తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

బుధవారం

09 సెప్టెంబర్ 2026 | పేజీలు : 08

# ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలి

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..
- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం..
- రీ-సర్వేను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలి..
- రైతుల సమక్షంలో భూహద్దులు, కో-ఆర్డినేట్లను ఖచ్చితంగా నమోదు చేయాలి..
- పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్, భూముల రీ సర్వే ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రైతులకు భూములపై స్పష్టమైన హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం పాలకుర్తి మండలం గుడిపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ గుడిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను,గుడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను,నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుడిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలని, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఆధారాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలని ఆదేశించారు. నోటీసుల అందజేత, విచారణ, ఆధారాల నమోదు తదితర ప్రతి దశను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. లిఅర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యంగా పనిచేయాలనిలి అన్నారు. అనంతరం గుడపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన, విద్యార్థుల అభ్యసన స్థాయిపై వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నందున విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మిగతా 10లో..



### తాతా మధు అనుచిత వ్యాఖ్యలపై

# చర్యలు తీసుకోవాలి

**రామడుగు మండల కాంగ్రెస్ ఆందోళన**

రామడుగు(జనంసాక్షి): స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదవి ప్రతిష్ఠను కించపరిచే విధంగా తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలకు నిరసనగా రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాతా మధు, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కడే శంకర్ యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్, సర్పంచులు. గుమ్మడి మల్లేష్, మొయిజ్, మనీష్, బాల గౌడ్, బద్దం లక్ష్మారెడ్డి, ఎలుకపెల్లి లచ్చయ్య, జక్కుల బాబు, శేఖర్, కత్తి మధు, ఈశ్వర్, భువన్ గౌడ్, స్వామి, దిలీప్, అనిల్, శీను, రాజు, రాజేందర్, జబ్బర్,కనకయ్య, రామ్ రెడ్డి, మాధవరెడ్డి, ఎల్లయ్య,తడగొండ లక్ష్మణ్, హనుమంతు, నర్సింగ్ బాబు, మల్లేశం, రవి, పోచయ్య, వెంకటేష్ మాణిక్యం, మార్కెట్ కమిటీ పాలకవర్గం, సింగిల్ విండ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతితులు, తదితరులు పాల్గొన్నారు



### కార్మికులకు రోడ్డు భద్రత, గంజాయి, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై

# అవగాహన

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు ఇతర పరిశ్రమల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులకు రోడ్డు భద్రత, గంజాయి వినియోగం డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రైస్ మిల్ సూపర్‌వైజర్లు, యాజమాన్యాల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం, అతివేగంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడపకపోవడం, రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండడం వంటి అంశాలపై కార్మికులకు అవగాహన కల్పించారు.

### సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్‌ది

# కీలక పాత్ర

**రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా..**



**గోదావరిఖని, జనంసాక్షి :** సైబర్ మోసాల బారిన పడిన బాధితులకు పోలీసు శాఖ అండగా ఉంటుందని,వారు కోల్పోయిన డబ్బును తిరిగి రికవరీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కమిషనేంట్ పరిధిలోని సైబర్ వారియర్స్‌తో సీపీ అంబర్ కిశోర్ ఝా,టీజీసీఎస్‌బీ ఎస్పీ సాయిశ్రీ ముఖ్య అతిథులుగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీసీఎస్‌బీ ఎస్పీ సాయిశ్రీ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ తమ పరిధిలోని సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.సైబర్ నేరాల స్వభావం, నేరస్తుల కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు, ముఠాలపై అవసరమైన సమాచారాన్ని సేకరించి,సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే ప్రతి గణేష్ మండపంలో టీజీసీఎస్‌బీ విడుదల చేసిన సైబర్ అవగాహన పోస్టర్లను తప్పనిసరిగా ప్రదర్శించి ,ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే ప్రజలకు మరింత చేరువయ్యేలా సైబర్ అవగాహన కార్యక్రమాలను అధిక సంఖ్యలో నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా,సైట్రెయిన్ (సై క్రైన్),సైబర్

మిగతా 10లో..



# విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్ చెలగాటం

- ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి!!!
- వైఎస్ఆర్‌ను విస్మరించిన రేవంత్ రెడ్డి!!!
- విద్యార్థులే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెపుతారు!!!
- ధర్నా కార్యక్రమంలో డిఎస్పి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు,శ్రీకాంత్ మహారాజ్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ డిమాండ్ చేశారు.మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు మాతంగి రేవంత్ మహారాజ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ధర్నా కార్యక్రమానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులతోపాటు జనసేన పార్టీ నాయకులు హాజరై ధర్నాకు సంఘీభావం తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి కోరుకంటి చందర్ పుట్ట మధు తదితరులు హాజరై దీక్ష శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపి మాట్లాడారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మ సమాజ్ పార్టీ సీనియర్ నేత,బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేద ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థిని విద్యార్థులకు

మిగతా 10లో..

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనకి చేసిన డి సి హెచ్ ఎస్ కృష్ణ ప్రసాద్



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):**జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ లో మంగళవారం కరీంనగర్ డి సి హెచ్ ఎస్ కృష్ణ ప్రసాద్ అకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్లో పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన, అదేవిధంగా శు భ్రత పరిశుభ్రత, వివిధ ప్రోగ్రాం ల గురించి ఇక్కడున్న సూపరిండెంట్ ని అదేవిధంగా నర్సింగ్ ఆఫీసర్లను అడిగి తెలుసుకొని పేద ప్రజలకు సేవలో ముందుండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్.రమేష్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్



**ముస్తాబాద్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చావాలని మాట్లాడిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై వెంటనే క్రిమినల్ కేసు పెట్టి. చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నర్సింహారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, పార్టీ సీనియర్ నాయకులు కొండ శ్రీనివాస్ గౌడ్, మాధవనేని ఆనందరావు, మాజీ కోఆప్షన్ సభ్యుడు అన్వర్, గూడూరి భరత్, కొమ్మెట రాజు, కోడె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టుల

**జమ్మికుంట, సెప్టెంబర్ 08 (జనం సాక్షి):** బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని,420 హామీలు నెరవేరుస్తామని ప్రజలకు హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఆ హామీలు



నెరవేర్చలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి అవి ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తే వారిని అక్రమ అరెస్టులు చేసి గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బిఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గం యూత్ నాయకుడు బండారి ప్రశాంత్ రేవంత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా బండారి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను,ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత అని, ప్రశ్నించిన ప్రతి ఒక్కరినీ అరెస్ట్ చేస్తామంటే ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కుకు విలువ లేకుండా పోతుందన్నారు ఎ .హామీలు అమలు చేయాలని ప్రశ్నించినందుకే నన్ను అరెస్ట్ చేశారని అలా చేయడం అన్యాయం అని ఆయన అన్నారు. తనను వెంటనే విడుదల చేయాలని,అరెస్ట్కు గల కారణాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్ గొంతును అణచలేరని,ప్రజల కోసం ప్రశ్నిస్తూనే ఉంటాం, పోరాడుతూనే ఉంటాం అని బండారి ప్రశాంత్ అన్నారు.

# నామాపూర్ లో ఏడు ఎకరాల్లో రైతు ఆయిల్ పామ్ సాగు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 08 (జనం సాక్షి)**ఏడు ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటి దాదాపు నాలుగు ఏండ్ల తరువాత 15 టన్నుల దిగుబడితో రూ.3,45,000 ఆదాయం పొందారు ముస్తాబాద్ మండలం నామాపూర్ కు చెందిన రైతు అరవెల్లి చంద్రశేఖర్ రావు. దాదాపు నాలుగు ఏండ్ల క్రితం మొక్కలు నాటి సస్య రక్షణ చర్యలు చేపట్టి మంచి దిగుబడి సాధించి.. ఇప్పుడు మరో రెండు ఎకరాల్లో మామిడి, నిమ్మ తోటలు సాగు చేస్తున్నారు. ఈ ఆదర్శ రైతు వ్యవసాయ క్షేత్రానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం వెళ్లి పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో మొక్కలు, దిగుబడిని పరిశీలించి.. మరో పంట ఎప్పుడు చేతికివస్తుందని అడిగితెలుసు కున్నారు.ఎన్ని ఎకరాల్లో ఆయిల్ పామ్ వేశారు? మొక్కలు ఎక్కడి నుంచి తీసుకున్నారు? డ్రిప్ ఇరిగేషన్.. సస్య రక్షణ చర్యలు, పెట్టుబడి.. ఆదాయం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఆ రైతును అభినందించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. రైతులు దీర్ఘకాలిక ఆదాయం సమకూర్చే ఆయిల్ పామ్ వైపు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీ పై అందించే మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నో లాభాలు ఉన్న ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. నామాపూర్ రైతు ఆయిల్ పామ్ తో పాటు ఇప్పుడు మామిడి, నిమ్మ తోట సాగు చేస్తున్నారని, దీంతో మరింత ఆదాయం సమకూరే అవకాశం ఉందని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఏడీఏ ప్రదీప్, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ లచ్చాలు రైతు ఎర్రవెల్లి చంద్రశేఖర రావు అనురాధ దంపతులు రామిరెడ్డి పల్లె సర్పంచ్ లక్ష్మి వెంకట్రావు ,మాజీ సర్పంచ్ నాంపల్లి పోచయ్య, తదితరులు ఉన్నారు.

# గ్రామీణ తపాల జీవిత బీమా అర్హత విస్తరణ




**జమ్మికుంట,సెప్టెంబర్8(జనం సాక్షి):**గ్రామీణ,సెమీ అర్బన్,అర్బన్ ప్రజలకు జీవిత బీమా రక్షణను అందించేందుకు భారత తపాల శాఖ అర్హత ప్రమాణాలను విస్తరించిందని,పి ఎల్ ఐ డైరెక్టరేట్ ఆర్డర్ నెంబర్ 92/1 /2023 - జా1 తేదీ 14 -8 -26 కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సందేశానుసారం గ్రామీణ తపాల జీవిత భీమా కి ప్రస్తుతం ఉన్న అర్హతలు మరింత విస్తృత పరిధి తక్షణం అమల్లోకి తీసుకొచ్చారని,పోస్ట్ ఆఫీస్ సేవింగ్ ఖాతా లేదా భారతదేశంలోని ఏదైనా షెడ్యూల్డ్ బ్యాంకులో సేవింగ్ ఖాతా కలిగి ఉన్న అర్బన్, సెమీ అర్బన్ ప్రజలకు కూడా అదనపు అర్హత ప్రమాణంగా ఈ సవరించిన నిబంధనలు తక్షణ ప్రభావంతో అమలులోకి వచ్చాయని జమ్మికుంట పోస్ట్ మాస్టర్ యు. మహేందర్ తెలిపారు. గ్రామ సంతోష్,గ్రామ సురక్ష, గ్రామ సువిధ ,గ్రామ సుమంగల్ ,గ్రామ ప్రియ ,బాల జీవన్ భీమా వివిధ ఆర్పిఎల్ఐ పథకాలు అనుగుణంగా ప్రజలకు వారి వయస్సు ,అర్హత ఆధారంగా అందుబాటులో ఉన్నాయన్నారు .జీవిత బీమా రక్షణ, కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక బాధ్యతే ధ్యేయంగా గ్రామీణ తపాలా జీవిత బీమా రూపొందించ బడిందన్నారు. ముఖ్యంగా వ్యవసా య కూలీలు,గిగ్,పారిశుధ్య, నిర్మాణరంగ కార్మికు లు,చిన్న మధ్య తరహా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు,వలస కార్మికులకు, కిరాణా వర్తకులకు ,రోడ్లపైన కూరగాయలు, పండ్లు అమ్మే వర్తకులకు,టిఫిన్ సెంటర్లు నిర్వహించే చిన్న వ్యాపారులకు ఈ గ్రామీణ తపాలా జీవిత భీమా ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు.

# గణేష్ మండపాల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు తమ మండపాలకు సంబంధించిన వివరాలను పోలీసు శాఖ రూపొంది ంచిన ఆన్లైన్ పోర్టల్లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ సూచించారు. మండపాల వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయడం ద్వారా భద్రత,బందోబస్తు ఏర్పాట్లు సులభతరం అవుతా యని తెలిపారు.మండపాల ఆన్లైన్ ఇంటిమేషన్ నమోదుకు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ స్పష్టం చేశారు. నిర్వాహకులు కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా పోలీసు పోర్టల్లో మండపానికి సంబంధించి న వివరాలను నమోదు చేసి, దరఖాస్తును సంబం ధిత పోలీస్ స్టేషన్కు అందించాలని సూచించారు .ఆన్లైన్ నమోదు కోసం:తెలంగాణ పోలీస్ పోర్టల "మండపాల నిర్వాహకులు పాటించాల్సిన ముఖ్య సూచనలు, మండపాలను ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాటు చేయాలి. సంబంధిత శాఖల అనుమతు లు, విద్యుత్ శాఖ అనుమతి పత్రాలతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, నిర్వాహకుల పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన మండప కమిటీ వివరాలను స్పష్టంగా ప్రదర్శిం చాలి .మండపాల వద్ద 24 గంటలు కనీసం నలుగురు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలివిద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలు, వృద్ధులు, చిన్నపిల్లలకు ఇబ్బంది కలగకుండా పోలీసుల అనుమతితో చిన్న స్పీకర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. మండపాల వద్ద భక్తి గీతాలనే ప్రసారం చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని తెలిపారు.మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం, అసభ్యకర నృత్యాలు, ఇతరుల మనోభావాలను కించపరిచే ప్రసంగాలు, పాటలు, ఫ్లెక్సీలు పూర్తిగా నిషేధమని ఎస్పీ పేర్కొన్నారు. అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలు మంచి కండిషన్లో ఉండడంతో పాటు డ్రైవర్కు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే రూమర్లు, వదంతులను నమ్మకుండా సందేహాలుంటే పోలీసులకు లేదా 112కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.మహిళలు, పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఎస్పీ పేర్కొన్నారు. మండపాల వద్ద లేదా శోభాయాత్రలో మహిళలు, పిల్లలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండపాల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసుకోవాలని, ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో పోలీసులు మండపాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. నిర్వాహకులు పోలీసు సిబ్బందికి పూర్తిగా సహకరించి, పోలీసు శాఖ సూచించిన నిబంధనలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కోరారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిపై అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను



**ముస్తాబాద్ సెప్టెంబర్ 8( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి రాలి నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గౌరవనీయులు గడ్డం ప్రసాద్ గారిని ఉద్దేశించి ఎమ్మెల్సీ తాత మధు అసెంబ్లీ బయట బహిరంగంగా అసభ్యకర మైన పదజాలం ఉపయోగించి దూషించినట్లు వచ్చిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.స్పీకర్ పదవి ఒక వ్యక్తిగత పదవి మాత్రమే కాదు. అది రాష్ట్ర శాసన వ్యవస్థకు సంబంధించిన రాజ్యాంగబద్ధమైన పదవి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 178 ప్రకారం రాష్ట్ర శాసనసభకు స్పీకర్ వ్యవస్థ ఉంది. అలాంటి పదవిలో ఉన్న వ్యక్తిని బహిరంగంగా అసభ్య పదజాలంతో అవమానించడ ం ప్రజాస్వామ్య సంస్కృతికి తగదు. ప్రజాస్వామ్యం లో ప్రభుత్వ విధానాలను, ప్రజాప్రతినిధుల పనితీరును విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. అయితే విమర్శకు, వ్యక్తిగత దూషణకు స్పష్టమైన తేడా ఉంది. ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ మాటల్లో సంయమనం, హుందాతనం, బాధ్యత పాటించాలి.ఈ ఘటనపై సంబంధిత అధికారులు వీడియో,ఆడియో ఆధారాలను పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించి, వర్తించే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే క్రమశిక్షణ చర్యలు, సస్పెన్షన్ వంటి చర్యలను కూడా నిబంధనల ప్రకారం పరిశీలించాలి. అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ చైర్మన్ కొండం రాజు రెడ్డి, ఓరగంటి తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కంపెల్లి శ్రీనివాస్, కర్ణాకర్, నరేష్, నాగపూర్ సర్పంచ్ మా దాస్ అనిల్, డీదీ నరసింహులు, మచ్చ కొండయ్య దుబ్బాక రాజు, నాగరాజు, గాదం రాజు, భాను, శీలం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనిత, పోలీస్ బందోబస్తు మధ్య కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై జ్యోతి, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎస్ఐఆర్ లో భాగంగా ముస్తాబాద్ మండలం చీకోడులో హియరింగ్ సమావేశం



**ముస్తాబాద్, సెప్టెంబర్ 08 (జనం సాక్షి )**ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ )లో భాగంగా నోటీసులు జారీ అయిన ఓటర్లు హియరింగ్ కు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోతో తప్పనిసరిగా రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ )లో భాగంగా ముస్తాబాద్ మండలం చీకోడులో హియరింగ్ మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద మండలంలో నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లు ఎందరు ఉన్నారని? నూతన ఓటర్లు ఎందరు దరఖాస్తు చేసుకున్నారో ఆరా తీశారు. మండలం మొత్తం 7,005 మంది నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేశామని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద ఆయా ఓటర్లకు బూత్ లెవల్ అధికారి(బీ ఎల్ ఓ) ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకటి తీసుకోవాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 12.09.2026 (శనివారం), 13.09.2026 (ఆదివారం) లలో ఓటరు నమోదు ప్రత్యేక ప్రచార కార్యక్రమము నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఓటరు నమోదు అధికారుల కార్యాలయాల్లో క్లెయిమ్‌లు, అభ్యంతరాలతో పాటు, ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా తమ క్లెయిమ్‌లు కూడా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమావేశంలో ఆర్డీవో శ్రీధర్ బాబు, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ లచ్చాలు గ్రామ సర్పంచ్ బొమ్మిన అంజనేయులు, మండల ఆత్మ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆశ రంజిత కుమార్ దితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అరాచక పాలనకు ప్రజలే చరమగీతం పాడాలి




రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనంసాక్షి)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆరోపించారు.మంగళవారం పద్మశాలి సంఘం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మహిళలతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన అనంతరం చల్మెడ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రశ్నించేందుకు,




ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు,పలువురు ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు.మహిళ ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును కాలరాయడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరికి నిదర్శనమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ప్రజల కోసం ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా..? ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపితే అడ్డుకుంటారా..? కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి ప్రజల గొంతును ఎవరూ అణచివేయలేరన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. లేకపోతే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారు. ఈ పోరాటం రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతము చేస్తామన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,రామతీర్థపు మాధవి రాజు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# కరీంనగర్ లోని 3 టౌన్ పరిధి లో బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**కరీంనగర్ క్రైమ్, సెప్టెంబర్ 8 ( జనంసాక్షి )** :కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పార్టీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ఈ చర్యలు చేపట్టారు.మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్‌తో పాటు పలువురు స్థానిక నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కంసాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధమైన నిరసన హక్కును కాలరాస్తోందని ఆరోపించారు. ముందస్తు అరెస్టులతో తమ పోరాట స్వరాన్ని నొక్కలేరని ఆయన స్పష్టం చేశారు

## కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్



**రుద్రంగి సెప్టెంబర్ 8(జనం సాక్షి)**రుద్రంగిలో కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి, మాజీ ఎంపీటీసీ మంచే రాజేశం పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ – బీఆర్ఎస్ హయాంలో రుద్రంగి మండలంలో కోట్ల నిధులతో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, పల్లె దవాఖానాలు, తండాలకు బీటీ రోడ్లు, పాఠశాలలు, ఆలయాలు, కుల సంఘాలకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేశామన్నారు. పల్లె ప్రగతితో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పారిశుధ్యం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.గ్రామంలో చెత్త, పారిశుధ్య లోపాలను మీడియా ముందు ఉంచితే కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నుండి వెళ్లిన అవకాశవాదులకు విమర్శించే హక్కు లేదని, ఎమ్మెల్యేను ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని అన్నారు. కాంగ్రెస్ మూడేళ్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఉప్పులూటి గణేష్, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, కంటె రెడ్డి, ఏనుగుల రాజు, అల్లూరి గంగారెడ్డి, ఆకుల గంగారాం పాల్గొన్నారు.

## రి సర్వేపై అవగాహన కల్పించిన తహసిల్దార్



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 08(జనంసాక్షి):** మండలంలోని పోచారం ,పోచారం తాండ గ్రామాలలో మంగళవారం తహశీల్దార్ రాజశేఖర్ పర్యటించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తువులను, బూట్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. తదనంతరం గ్రామస్తులకు భూరీ సర్వేపై అవగాహన కల్పించారు. రీ సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలు, భూ రికార్డుల నవీకరణ, భూముల హద్దుల నిర్ధారణ, భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రీ సర్వే ఉపయోగం గ్రామస్థులకు తెలియజేశారు. పోచారం తండా గ్రామస్తులు రీ సర్వేకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలపడంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ చరణ్, జిపిఓ మహేందర్, సర్పంచ్ బాలాజీ పటేల్, సీతాబాయి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి లో వివో సంఘ భవనాలకు భూ విరాళం



వీణవంక సెప్టెంబర్ 8 (జనం సాక్షి)వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో రెండు వివో సంఘాలకు భవనాల నిర్మాణానికి మూడు గుంటల భూమిని ఇదే గ్రామానికి చెందిన పరిపాటి శరత్ కుమార్ రెడ్డి భూదానం చేశారు.మాజీ ఎమ్మెల్యే పరిపాటి జనార్దన్ రెడ్డి కుమారుడు డాక్టర్ పరిపాటి శరత్ కుమార్ రెడ్డి, హైదరాబాద్ అపోలో ఆర్థోపెడిక్ సర్జన్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని గ్రామ సర్పంచ్ ప్రోద్బలంతో రెండు వివో సంఘాలకు,గుంటన్నర భూమి చొప్పున,మూడు గుంటల భూమిని, మంగళవారం రిజిస్ట్రేషన్ చేసి విరాళంగా అందజేశారు.అనంతరం మహిళ సంఘ సభ్యురాళ్లు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధిలో భాగంగా మహిళా సంఘాలకు భూదానం చేసిన డాక్టర్ శరత్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జెల మొగిలయ్య,వార్డు సభ్యురాలు పుష్పలీల,వివోల అధ్యక్షురాళ్లు మంజుల,మౌనిక సీఏలు లక్ష్మి,పుష్ప, సంఘ సభ్యురాలు నాగజ్యోతి,లతా శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న కనక గంగాధర్



కమ్మర్పల్లి సెప్టెంబర్ 08(జనంసాక్షి)రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న బషీరాబాద్ ప్రధానోపాధ్యాయుడు కనక గంగాధర్ మంగళవారం రోజున హైదరాబాదులో రవీంద్రా భారతిలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా కనక గంగాధర్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్ విజయలక్ష్మి చేతులమీదుగా అవార్డును తీసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేయడంతో పాటు విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన సృజనాత్మక కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కనక గంగాధర్ చూపుతున్న ప్రతిభ పర్యవేక్షణ మరియు సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు కమ్మర్పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తెడ్డు రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మెన్ లుక్కా గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చింత ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాల్గోట్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ



సిరికొండ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి): సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పిట్ల లత నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ తలకట్ల రాము విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాంలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులు యూనిఫాం ధరించడం వల్ల సమానత్వ భావన పెంపొందడంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో హెచ్ఎం ఏవన్ కుమార్, ఐకేపీ వీఓఏ లత, మాజీ ఎంపీటీసీ భూమయ్య, సర్పంచ్ పిట్ల లత నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ తలకట్ల రాము పాల్గొన్నారు.

# స్పీకర్ ను దూషించిన ఎమ్మెల్సీ తాతా మధు బర్తరఫ్ చేయాలి




కమ్మర్పల్లి సెప్టెంబర్ 08(జనంసాక్షి) స్పీకర్ ను దూషించిన ఎమ్మెల్సీ తాతా మధు ను వెంటనే బర్తరఫ్ చేయాలి పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మెంబర్ బాస వేణు గోపాల్ యాదవ్ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై తీవ్ర పదజాలంతో బిఆర్ఎస్ శాసన మండల సభ్యుడు తాతా మధు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం రోజున పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.అంతకుముందు స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్పీకర్ పై సభ్య సమాజం తలదించుకునేలా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధు పై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్లో తాత మధు పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న,ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్,డిసిసి ఏలేటి మోహన్, మురళి,సంజీవ్,శ్రీనివాస్, దేవేందర్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డబోయిన నరేందర్, ఉపాధ్యక్షులు శైలెందేర్,ఉప్లూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మరుపాక నరేష్,నాయకులు వేములవాడ జగదీశ్,అజీత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ వినతి పత్రం




సిరికొండ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిరికొండ మండల బీఆర్ఎస్ నాయకులు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేసి న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలులో జాప్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, హామీలను కేవలం ప్రకటనలకు పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాల హామీలను సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, పేద కుటుంబాలు ప్రభుత్వ హామీల అమలు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తే ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం దెబ్బతింటుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయకపోతే ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం, ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వినతి పత్రం సమర్పించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ గంగారెడ్డి, భూషణ్ రెడ్డి, అన్వార్, సిరికొండ సర్పంచ్ సాయి చరణ్, రామడుగు సురేందర్, చిన్న గంగారెడ్డి, మాజీ సర్పంచులు రాజారెడ్డి, దాస్, మాజీ సొసైటీ చైర్మన్ గోపాల్, మైలారం దయానంద్, రావట్ల రాజారెడ్డి, తోట రాజేందర్, అజ్మీర జగన్, మైలారం సుమన్, మోహన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, అరవింద్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి



కథలాపూర్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి ) గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ సూచించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరుట్ల సీఐ కే. లక్ష్మీనారాయణ సూచించారు మండలంలోని గణేష్ మండపాల ఏర్పాటుకు ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేయడం జరిగింది ఆన్లైన్ పోర్టల్ ద్వారా మండపాల వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు గణేష్ మండపాల ఆన్లైన్ నమోదు విధానం ఎలాంటి రుసుము కోసం కాదని మండపాల వివరాలను ముందుగానే తెలుసుకొని మా భద్రత బందోబస్తు ఏరుపాట్లను సమర్థవంతంగా చేపట్టేందుకు మాత్రమే ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలియజేయడం జరిగింది. నిర్వాహకులు మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా వివరాలను నమోదు చేసి పోలీస్ స్టేషన్లో దరఖాస్తులను అందించాలని సూచించారు. ప్రజలకు ప్రజా రవాణాకు ఆటంకం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసే ప్రదేశాలలో ప్రజలకు అత్యవసర వాహనాలకు రాకపోకలు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండప కమిటీ సభ్యులు ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచాలని చెప్పారు మండపాల వద్ద 24 గంటల వాలంటీర్లను అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. శోభయాత్రలు ఎట్టి పరిస్థితుల డీజేలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు . చిన్నారులకు వృద్ధులకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ అనుమతితో పరిమిత శబ్దం తో చిన్న స్పీకర్లు మాత్రమే వినియోగించాలని మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే వినిపించాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని సూచించడం జరిగింది. నిర్ణీత సమయానికి ప్రారంభించి శోభయాత్ర నిర్ణిత సమయంలో నిమజ్జనం పూర్తయ్యాల నిర్ణయాలు తీసుకోవాలని తెలియజేశారు. శోభయాత్రలు నిర్వహించే వాహనానికి అన్ని పత్రాలు మరియు డ్రైవర్ కు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనానికి అన్ని పత్రాలు ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ సూచించిన నియమ నిబంధనలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శాంతి సోదర భావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ మరియు కథలాపూర్ ఎస్ఐ రవికిరణ్ విజ్ఞప్తి చేయడం జరిగింది. మండల లోని మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.



# తాత మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన



**యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) సెప్టెంబర్ 8:** రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు గోదావరిఖని చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు, వ్యవహరించిన తీరును నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. శాసనమండలి చైర్మన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, అసభ్యకరంగా మాట్లాడిన తాత మధు వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే ఆయనను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోరారు. తాత మధు వ్యాఖ్యలకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ కూడా తెలంగాణ ప్రజలకు, శాసనమండలికి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్, కార్పొరేటర్లు శంకర్ నాయక్, అనుము రాములు, డివిజన్ ఇన్‌చార్జీలు బండ రమేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మార్కరాజు, యూత్ కాంగ్రెస్ నాయకుడు హరిహర, బీసీ సెల్ నాయకుడు మెరుగు రాజేష్, 8వ కాలనీ పట్టణ సోషల్ మీడియా ఇన్‌చార్జి మేకల అజయ్, పూజారి రాకేష్, బొల్లం రాజు, ఓదేలు, నేరెళ్ల సతీష్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యూజిలాండ్‌లో ఉన్నత విద్యా అవకాశాలు ప్రయోజనాలపై ఉపన్యాసం




**ఆర్మూర్, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఆక్సానో ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో న్యూజిలాండ్‌లో ఉన్నత విద్యా అవకాశాలు,ప్రయోజనాలు అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆక్సానో ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీకి చెందిన ఇస్తర్ దార మేడమ్ ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు న్యూజిలాండ్‌లో ఉన్నత విద్యకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇస్తర్ దార మాట్లాడుతూ, న్యూజిలాండ్‌లో అందుబాటులో ఉన్న ఉన్నత విద్యా అవకాశాలు,వివిధ విద్యా సంస్థలు ,కోర్సులు ,విద్యా విధానం,ప్రవేశ ప్రక్రియ, కెరీర్ అవకాశాలు,ఉన్నత విద్య అనంతరం లభించే అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు ముందుగానే సరైన ప్రణాళిక రూపొందించుకుని, అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్, ప్రిన్సిపాల్ డా. కట్కం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచ స్థాయి విద్యను అందిపుచ్చుకుని అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్ కెరీర్‌కు సరైన ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. కళాశాల శిక్షణ మరియు నియామకాల అధికారి (టీపీఓ) సునీల్ గటడి మాట్లాడుతూ,ఈ కార్యక్రమానికి రెండవ, మూడవ మరియు నాల్గవ సంవత్సరం బీ.టెక్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని న్యూజిలాండ్‌లోని ఉన్నత విద్యా అవకాశాలు, విద్యా విధానం, కెరీర్ అవకాశాలు మరియు ప్రయోజనాలపై విలువైన సమాచారాన్ని తెలుసుకున్నారని అన్నారు. ఈ అతిథి ఉపన్యాసం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు రెండవ, మూడవ, నాల్గవ సంవత్సరం బీ.టెక్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసభ్య వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధును వెంటనే బర్తరఫ్ చేయాలి



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 08 (జనంసాక్షి)** :అసెంబ్లీలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అసభ్యకర, అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం రోజు కరీంనగర్ లోని ఆర్‌డ బి అతిథి గృహంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ లింగంపల్లి బాబు తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ... ఒక పక్క భారతీయులు టెక్నాలజీ పరంగా తమ మేధో శక్తితో దేశానికి గర్వకారణంగా నిలుస్తుంటే, మరో పక్క బీఆర్ఎస్ నాయకులు 500 ఏళ్ల నాటి కుల వివక్షను మళ్లీ చూపిస్తున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల మీడియా ముందు చెప్పలేని అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గుచేటని, నేడు కూడా అసెంబ్లీలోకి వచ్చి అదే అహంకారంతో ప్రవర్తించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అని రెండున్నరేళ్లు ప్రతిపక్షంలో ఉండగానే బీఆర్ఎస్ నాయకులకు సహనం నశించిందని, ప్రజలు వారిని ప్రతిపక్షానికి పరిమితం చేసిన తీర్పును వారు జీర్ణించుకోలేకపోతున్నారని, గతంలో అసెంబ్లీని కేవలం 48 రోజులు, 36 గంటలు మాత్రమే నడిపి ప్రతిపక్ష గొంతు నొక్కిన చరిత్ర వారిదన్నారు. సోమవారం అసెంబ్లీ ముందు జరిగిన డ్రామా అంతా కెసిఆర్ ఫామ్ హౌస్ లో వేసిన స్కెచ్ ప్రకారమే జరిగిందని, మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ముందు పెట్టుకుని డ్రామాలు చేసే నీచ రాజకీయం బిఆరెస్ కు చెల్లుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే, దానిని జీర్ణించుకోలేక ప్రజల నుండి వస్తున్న స్పందన ను ఓర్వలేక ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే పథకం ప్రకారం వచ్చారని, కానీ వారి పథకం బెడిసికొట్టిందన్నారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ నేతలు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ప్రవర్తించిన తీరును కార్పొరేషన్ కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, తాత మధు అనే ఎమ్మెల్సీని వెంటనే భర్త రఫ్ చేయాలని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి జైలుకు పంపించాలని మేమంతా ఏకగ్రీవంగా ముక్తకంఠంతో తీర్మానం చేస్తున్నామన్నారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలకు దగ్గరవుతున్న తరుణంలో ఇంకా దేశంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ కుల వివక్షకు పాల్పడుతుందని, దీనిని ఏమాత్రం ఉపేక్షించ కూడదని మన భారతదేశానికే అవమాన కరమన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ వరాల నరసింగం, నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహమ్మద్ అలీ, కాంగ్రెస్ నాయకులు జీడి రమేష్, చింతల కిషన్, మాదాసు శ్రీధర్, తిరుపతి, ముద్దసాని క్రాంతి, పెంట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరం లో భావిత కేంద్రాన్ని సందర్శించిన ట్రైనింగ్ కలెక్టర్



**గన్నేరువరం, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):**గన్నేరువరం మండల కేంద్రంలో మంగళవారం భావిత కేంద్రాన్ని కరీంనగర్ ట్రైనింగ్ కలెక్టర్ హరిప్రసాద్ సందర్శించారు. భావితలో సమస్యలు ఏమైనా ఉన్నాయని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. భావితకి రావడానికి ఆటో సదుపాయం కల్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కమిషన్ ఎం. శ్రీనివాస్, ఏఈ మహేందర్, మండల విద్యాధికారి రామయ్య, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సాయి శిరీష, ఐఈఆర్ పి అనిత, విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు.

# స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సర్వగల్ల రవీందర్ మాదిగ తెలిపారు. మంగళవారం పెద్ద కొడప్గల్ మండలంలో సమావేశం నిర్వహించారు. దళిత ఓట్ల ద్వారా రాజ్యాధికారం పొంది దళితులపైన దాడి చేయడం న్యాయం కాదని, సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, గౌరవ అధ్యక్షులు సాయిలు, జుక్కల్ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు మారుతి, పెద్ద కొడప్గల్ మండల అధ్యక్షులు బలరాం, ఉపాధ్యక్షులు శ్రీమాన్, జిల్లా గౌరవ అధ్యక్షులు రవి, బాలాజీ, అంబయ్య, జిల్లా యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యకాంత్, తదితరులు ఉన్నారు.

# కామారెడ్డి జిల్లాకు బదిలీపై 11 మంది ఎక్సైజ్ అధికారులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8( జనం సాక్షి)**జిల్లాకు బదిలీపై పలువురు ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు మొత్తం 11 మంది అధికారులను నియమించినట్లు ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి తెలిపారు. బదిలీపై వచ్చిన వారిలో బి. శ్రీనివాస్ (ఏపీఈఎస్, కామారెడ్డి), కె. పోశెట్టి (పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి), ఎం.డి. అక్బర్ హుస్సేన్ (పీఅండ్ఈఐ, సీపీ సలాబత్‌పూర్), వై. సర్వేశ్వర్ రావు (పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ దోమకొండ), జి. లావణ్య సంధ్య (పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ బాన్సువాడ), వినోద్ రాథోడ్ (పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ బిచ్కుంద), చ. మంగమ్మ (పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ ఎల్లారెడ్డి), వి. శ్రీనివాసులు (పీఅండ్ఈఐ, డీటీఎఫ్ కామారెడ్డి), టి. కిరణ్ (పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి), కె. విజయ సిద్ధార్థ (పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి), ఎం.డి. షఫియుల్లా ఖాన్ (పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ బిచ్కుంద) ఉన్నారు. జిల్లాలో ఎక్సైజ్ శాఖ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, చట్టపరమైన నిబంధనలను కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ముకుంద రెడ్డి సూచించారు.

## కాంతి హైస్కూల్లో ఇన్వెస్టిట్యూర్ సెరెమోనీ




**ఆర్మూర్, సెప్టెంబర్ 8( జనంసాక్షి):**ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ని కాంతి హై స్కూల్ లో గురువారం ఎలక్షన్ ఫలితాలను విడుదల చేశారు.ఈ విద్యార్థుల ఎలక్షన్ లో హెడ్ బాయ్ గా బనావాత్ శ్రీకాంత్,హెడ్ గర్ల్ గా పుచ్చుల సమన్వి, బాయ్స్ స్పోర్ట్స్ కెప్టెన్ గా జి.మనీ వర్ధన్,గర్ల్స్ స్పోర్ట్స్ కెప్టెన్ గా బనావత్ గంగోత్రి, కల్చరల్ కోఆర్డినేటర్ గా బూర్గు వైష్ణవి విజయం సాధించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ శశాంక్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు రాజ్యాంగపరమైన హక్కులను తెలుసుకోని,గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి జీవితంలో ముందుకు సాగే విధంగా ప్రోత్సహించడమే ఎలక్షన్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి పాఠశాలకు సంబంధించిన బాధ్యతలను అప్పగించి వారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ కాంతి గంగారెడ్డి,హిమారాణి, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి



**కుర్థులపేట, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):**కుర్థులపేట గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ స్మార్ట్ కార్డు ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గాండ్ల నవనీత సతీష్, ఉప సర్పంచ్ సతీష్ లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సరుకులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్న తక్కడ్పల్లిలో ఫర్నిచర్ ధ్వంసం

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** గ్రామాల్లో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెద్ద కొడప్గల్ ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ తెలిపారు. చిన్న తక్కడ్పల్లి గ్రామ పంచాయతీ ఫర్నిచర్ ధ్వంసం చేసిన ఘటనపై సర్పంచ్ వినోద్ ఎంపీడీవోకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ... చిన్న తక్కడ్పల్లి గ్రామ పంచాయతీలో ఫర్నిచర్, సముందర్ తండాలో పైప్ లైన్ లను ధ్వంసం చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తిని నష్టం చేస్తే గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సర్పంచ్ లేదా స్థానిక అధికారులు లేదా తమ దృష్టికి తీసుకురావాలని, కానీ ప్రభుత్వ ఆస్తులను నష్టం చేయడం సరికాదని తెలిపారు. ప్రభుత్వ ఆస్తి నష్టం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చందనాపూర్ గ్రామ పంచాయతీలో ఉచిత కంటి వైద్య శిబిరం

**రామగిరి, సెప్టెంబర్ 08, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన పలువురు వృద్ధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు గ్రామస్థులకు క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలతో బాధపడు తున్న వారికి అవసరమైన ఉచిత మందులు, సలహాలు అందించారు. అనంతరం కంటి శుక్లాలు, ఇతర శస్త్రచికిత్సలు (ఆపరేషన్లు) అవసరమైన బాధితులను గుర్తించి, మెరుగైన చికిత్స కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పేదలకు మేలు చేకూరేలా ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ప్రత్యేక చొరవ



తీసుకున్న గ్రామ సర్పంచ్ కొండ మంజుల – శ్రీనివాస్ దంపతులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలోనే ఉచితంగా పరీక్షలు చేయించడమే కాకుండా, శస్త్రచికిత్సల కోసం సొంత ఖర్చులతో రవాణా సౌకర్యం కల్పించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ దంపతుల సేవాతత్పరతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శరణ్య, మాజీ జడ్పీటీసీ గంటా వెంకటరమణారెడ్డి, బుద్ధార్థి బుచ్చయ్య, మేకల మారుతి, రామగిరి మండల కన్వీనర్ పెరాల మహేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ ఎలవాక ఓదెలు, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్ ముట్టడి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8( జనం సాక్షి)తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, దళిత నాయకుడు గడ్డం ప్రసాద్‌తో పాటు ఆయన తల్లిపై బీఆర్ఎస్ నాయకుడు తాతా మధు అనుచిత, అన్‌పార్లమెంటరీ పదజాలంతో వ్యాఖ్యలు చేశారంటూ కామారెడ్డి జిల్లా దళిత నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ దళిత నాయకులు ఎర్రవల్లిలోని బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్ ముట్టడికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు కామారెడ్డి జిల్లా నుంచి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు పలువురు దళిత నాయకులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూమని బాలరాజుతో పాటు పలువురు నాయకులను గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ



సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దళిత సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులపై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడటం సరికాదని, ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దళిత నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, దళిత సమాజంపై జరిగే అవమానాలను ప్రశ్నించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. దళిత నాయకులపై నమోదైన చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కూడా వారు కోరారు.

# కరెంటు కోతలపై కన్నీర్ర చేసిన రైతన్నలు

.చిగురుమామిడి సెప్టెంబర్ 8(జనంసాక్షి):ఒకవైపు వర్షాలు లేక రైతన్నలు కరువు కోరల్లో చిక్కుకుని అల్లాడుతుంటే, మరోవైపు బావుల్లో నీరున్నా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వం అసమర్థత,అప్రకటిత కరెంట్ కోతల వల్ల చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతులు మంగళవారం పెద్ద ఎత్తున తరలివచ్చి కన్నీరుమున్నీరవుతు ధర్నా నిర్వహించారు.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అన్నదాతలు పురుగుల మందు డబ్బాలు చేతబూని సబ్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.ఈ సందర్భంగా ఆందోళనలో రైతులు చెరుకు సంజీవ్,శ్యామకూర సంపత్ రెడ్డి,కాశబోయిన విజయలక్ష్మి రాజు,పెసరి మొగిలి,గోనెల తిరుపతి,పెసరి సారయ్య, ముక్కెర సదానందంలు



మాట్లాడుతూ ఎంతో కష్టపడి,అప్పులు తెచ్చి సాగు చేసిన వరి, మొక్కజొన్న పంటలు ప్రస్తుతం నీరందక



కళ్ళముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బావుల్లో తగినంత నీరు ఉన్నప్పటికీ, విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు,గంటల తరబడి కోతలు విధించడం వల్ల పొలాలకు నీరు పెట్టలేకపోతున్నామని కన్నీరు పెట్టుకున్నారు.పచ్చని పంటలతో కళకళలాడాల్సిన పొలాలు నీరందక బీటలు వారిపోతున్నాయని,ఈ పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని రోదించారు.చేతికొచ్చిన పంట కళ్ళముందే ఎండిపోతుంటే తట్టుకోలేక, భవిష్యత్తుపై నమ్మకం కోల్పోయి తాము పురుగుల మందు డబ్బాలతో సబ్ స్టేషన్ల ముందుకు రావలసి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి అప్రకటిత విద్యుత్ కోతలను తక్షణమే నిలిపివేయాలని, త్రీ-ఫేజ్ కరెంట్ నిరంతరాయంగా సరఫరా చేసి ఎండిపోతున్న పంటలను,తద్వారా తమ కుటుంబాలను కాపాడాలని రైతులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు సబ్‌స్టేషన్ ఆఫీసులోకి చొచ్చికెళ్ళిన వంగ మల్లయ్య, గుడుగుల రాజవ్వ ,ముక్కెర స్వరూప,మెరుగు మంగ, కాసర్ల హరీష్, హనుమడ్ల సత్యనారాయణ ,మామిడి అంజయ్య,కత్తుల రమేష్ లు విద్యుత్ శాఖ ఏఈ అన్వేషను,విద్యుత్ అధికారులను కరెంటు సమస్య మీద నిలదీశారు.గత ప్రభుత్వంలో లేని విద్యుత్ కోతలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయంటూ అధికారులను ప్రశ్నించారు.

# ఖబర్దార్ తాతా మధు స్పీకర్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలి

**చిగురుమామిడి సెప్టెంబర్ 8(జనంసాక్షి):** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని ,లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల నాయకులు,వార్డ్ మెంబర్ పోతర్ల శివాంజనేయులు హెచ్చరించారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు,వార్డు సభ్యుడు పోతార్ల శివాంజనేయులు, సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి,తిరుపతి రెడ్డి, నీలిగొండ కోటస్వామిలు మాట్లాడుతూ అసెంబ్లీ ఎదుట అత్యున్నతమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ తాతా మధు అత్యంత అసభ్యకరంగా,అనుచితంగా మాట్లాడటం దుర్మార్గమని వారు తీవ్రంగా ఖండించారు



.ప్రజాస్వామ్య వ్యవస్థలను, పదవులను అవమానించేలా ప్రవర్తించిన ఎమ్మెల్సీ మధును బీఆర్ఎస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాకుండా,బాధ్యతారహితంగా ప్రవర్తించిన ఆయన ఎమ్మెల్సీ పదవిని కూడా తక్షణమే రద్దు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్ గారిపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం వారి అహంకారానికి నిదర్శనమని,దీనిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఇప్పటికైనా తాతా మధు తన తప్పును తెలుసుకుని స్పీకర్ కు,ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ అరాచకాలను అడ్డుకుంటాం

**ఆర్మూర్,సెప్టెంబర్ 8(జనంసాక్షి):** కాంగ్రెస్ వేయి రోజుల మోసపూరిత పాలనను,కాంగ్రెస్ అరాచకాలను ప్రజలకు తెలియజేస్తూ అడ్డుకుంటామని బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున మహిళలు, నాయకులతో ర్యాలీగా బయలుదేరి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు వంచన తప్పలేదని ,దివ్యాంగులనూ కనికరించని కాంగ్రెస్ అని ప్రజలు మండిపడ్డారన్నారు.ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇచ్చే మహాలక్ష్మి స్కీమ్ హత్య జరిగిందని, బాలికలకు స్కూటీ లివ్వలేదని,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పెళ్లిండ్ల కళ మసకబారిందన్నారు.తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ హామీ బుట్ట దాఖలైందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, బతుకమ్మ చీరల పంపిణీ నిలిపివేసి ద్రోహం చేసిందన్నారు.దివ్యాంగులకు పింఛన్‌ను రూ. 6,000 కు పెంచుతామని ఇచ్చిన హామీని గంగలో కలిపారని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.జాబ్ కేలండర్,యూత్ డిక్లరేషన్,విద్యార్థుల అంశాలపై



పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించామన్నారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టిన దొంగ దెబ్బకు విద్యార్థులునిరుద్యోగులు విలవిలలాడుతున్నారన్నారు.జాబ్ కేలండర్ ఒక జాబ్ లెస్ కేలండర్ అని ఆయన విమర్శించారు.విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు,రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు తదితర హామీలేవీ అమలు కాలేదన్నారు.కాంగ్రెస్ హామీలను మరోసారి గుర్తు చేస్తూ వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశామన్నారు.బీ ఆర్ఎస్ వారం రోజుల ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు .పోలీసులు అధికార కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి బీఆర్ఎస్ శ్రేణులను హింసిస్తున్నారని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు,సీనియర్ నాయకులు రాజారాం యాదవ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్, మండల అధ్యక్షుడు మాచర్ల సాగర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు టిసీ గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిపై అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రవర్తన పై, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన కుసంస్కార వ్యాఖ్యల పై సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండి పడ్డారు. కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పూల మాల వేసి మీడియా సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలకు ఒక్కరోజు ముందు కేసీఆర్ ఫామ్ హౌస్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన కేసీఆర్ అసెంబ్లీ ముందు గుండాయిజం చేయమని స్పీకర్ పై కుసంస్కారంగా మాట్లాడమని ట్రైనింగ్ ఇచ్చారా? అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కేసీఆర్ విలువలకు తిలోదకాలిచ్చి ఇటువంటి ట్రైనింగ్ ఇస్తున్నారని ఇది వారి పరాకాష్ట కు నిదర్శనం అని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఆయా నియోజకవర్గాలలోని సమస్యలను అసెంబ్లీలో మాట్లాడతారని ప్రజలు ఎదురు చూస్తే పోలీసుల పై దాడులకు దిగుతున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు జిల్లా పరువు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత స్పీకర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసి తిరిగి సిగ్గు లేకుండా



రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలకు దిగటం ఏంటని ప్రశ్నించారు. శాసనసభలో నిబంధనలకు విరుద్ధంగా నల్ల టీషర్టు ధరించి వాటిపైన స్లొగన్స్ రాసుకొని వస్తారా అంటూ నరేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా వారు ప్రవర్తించిన తీరుకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పకుండా తిరిగి ఆందోళనలకు బీఆర్ఎస్ నేతలే దిగటం ఏంటని మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంటే బిఆర్ఎస్ నేతలకు గౌరవం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నేతల తీరు మార్చుకోకపోతే కాంగ్రెస్ పవర్ ఏంటో చూపిస్తామని తెలిపారు. స్పీకర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యులను వెంటనే శాశ్వతంగా పదవి నుంచి తొలగించాలని, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పర్వతం మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, దండి రవీందర్, కుర్రపోచయ్య, యనమలమంజుల, ముల్కల కవిత, అస్థపురం తిరుమల, ఎండి చాంద్, ఫజల్, జ్యోతి రెడ్డి, బత్తుల రాజ్ కుమార్, కీర్తి కుమార్, బుర్ర గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ పారువెల్ల సర్పంచ్



**గన్నేరువరం, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ యాల లక్ష్మి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జవారిపేట నుండి పారువెల్ల, ఖాసీంపేట వరకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఎక్కడ గుంతలు కనిపించకుండా మట్టితో పూడ్చారు. పారువెల్ల గ్రామస్తులు, వివిధ గ్రామస్తులు లక్ష్మీరామిరెడ్డి లకు అభినందనలు తెలిపారు. పారువెల్ల గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నీటిసమస్య గాని పారిశుధ్య సమస్య గాని ఇబ్బంది లేకుండా చూస్తానని తెలిపారు.



## ఆంజనేయస్వామి సేవలో హైడ్రా కమిషనర్ రంగనాథ్



**మల్యాల సెప్టెంబర్ 8 (జనం సాక్షి)** తెలంగాణనిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని మంగళవారం హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ ఈవో ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో హైడ్రా కమిషనర్ కు ఘన స్వాగతం పలికారు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈవో అంజనారెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను శేష వస్త్రంతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి పురుషోత్తం రెడ్డి,సీఐ మాదాసు రాజు కుమార్, ఎస్సై సందీప్ కుమార్,కొడిమ్యాల ఎస్సై నరేష్ ఆలయ ప్రధాన అర్చకులు జితేంద్ర ప్రసాద్,ఉప ప్రధాన అర్చకులు చిరంజీవ స్వామి,ఆలయ పర్యవేక్షకులు సునీల్ కుమార్ పరిశీలకులు అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం



**ఎల్లారెడ్డి (జనం సాక్షి) సెప్టెంబర్08:** ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులతో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎల్లారెడ్డి,ఎస్ డిపిఓ ఎ ల్లారెడ్డి మరియు సీఐ యెల్లారెడ్డి గణేష్ మండపాల నిర్వాహకులకు పలు ముఖ్యమైన సూచనలు, భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తూ, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులకు నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.

## బోధన్ బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ



**బోధన్, సెప్టెంబర్ 8 ( జనంసాక్షి ) :** బోధన్ లో మంగళవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఉదయం మొదట కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత స్పీకర్ కు జరిగిన అవమానానికి నిరసనగా ఎమ్మెల్సీ మధు దిష్టి బొమ్మతో శవ యాత్ర నిర్వహించి దగ్ధం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద బైఠాయించి నిరసన తెలపడంతో వారికి పోటీగా కాంగ్రెస్ నాయకులు సైతం వారి ముందే బైఠాయించి నినాదాలు చేశారు. ఒకరిపై ఒకరు పోటాపోటీగా నిరసన తెలపడంతో ఒక్కసారిగా ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు ఇరువర్గాలను వారించినప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేస్తూ ఘర్షణకు దిగారు. బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, పట్టణ ఎస్సైలు సకాలంలో స్పందించి ఇరువర్గాలను సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది.



## షాద్‌నగర్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి



**సదాశివనగర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి,):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై కేసు నమోదు చేయాలని సదాశివనగర్ మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎస్సై సిద్ధిక్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన కేసీఆర్‌పై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా మాట్లాడాలని, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు, నాయకుల వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని వారు విమర్శించారు. తమ ఫిర్యాదుపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుని ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని, అవసరమైతే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ మొయినుద్దీన్, సర్పంచ్ సంగారావు, మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మరికంటి బుచ్చయ్య, దొడ్ల రవి, డాక్ అయ్యా, శ్రీకాంత్, నర్సారెడ్డి, భైరవరెడ్డి, బాల్‌రెడ్డి, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా పాఠశాలలలో వ్యాసరచన పోటీలు




**హుజురాబాద్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి)** :మంగళవారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ఉదయం ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు, మధ్యాహ్నం హుజరాబాద్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతులు (బాలురు) గురుకుల పాఠశాలలో 8,9,10 తరగతి చదువుతున్న విద్యార్థులకు అక్షరాస్యత - సామాజిక అభివృద్ధి అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతి స్కూల్ నుండి మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఆరుగురు విద్యార్థులకు బహుమతులను ట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇన్చార్జి హెచ్ఎం కె. జయప్రకాష్, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ దివ్య చేతుల మీదుగా విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలు అందించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ప్రతిభ కనబరిచిన ఎం. రచన, బి.రాజేష్, వి.శరణ్య, పి.అక్షయ, ఎన్. శృతి, పి.సూర్య తేజ లను పాఠశాల ఉపాధ్యాయ బృందము, ఎం జె పి గురుకుల పాఠశాల నుండి ప్రతిభ కనబరిచిన ఎన్. హర్షిత్ లను ఉపాధ్యాయ అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు అడుగుతే అక్రమ అరెస్టులా



**ఇందల్వాయి సెప్టెంబర్ 08 (జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ కమిటీ పిలుపులో భాగంగా ఇచ్చిన చలో హైదరాబాద్ కార్యక్రమం లో పాల్గొనకుండా జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో అక్రమంగా అర్ధరాత్రి నుంచి మహిళలని కూడా చూడకుండా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. తమ హక్కుల సాధనకై ప్రభుత్వానికి విన్నవించేందుకు ఛలో హైదరాబాద్ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను విన్నవించ డానికి వెళ్తుండగా రాత్రి నుండి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులను ఖండించారు. అనంతరం ఇందల్వాయి పోలీస్ స్టేషన్లో ఉన్న ఆశా వర్కర్లను పరామర్శించి విడుదల చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కన్నా ముందు కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకు నెలకు 18000 రూపాయల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి 33 నెలలవుతుందని అధికారుల్లోకి వచ్చి ఇంతవరకు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం పై దృష్టి పెట్టకపోవడంతో గత్యంతరం లేక చలో హైదరాబాద్కు పిలుపునివ్వడం జరిగిందని శాంతియుతంగా హైదరాబాద్ వెళ్లి తమ సమస్యలు చెప్పుకోటానికి సిద్ధపడ్డ ఆశా వర్కర్లను పోలీస్ స్టేషన్లో నిర్బంధించి గొంతు నొక్కాలని చూడటం ఏ విధంగా ప్రజాపాలన అవుతుందని ఆయన అన్నారు. తప్ప ఆశ వర్కర్ల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని అక్రమ అరెస్టులను నిర్బంధాన్ని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు స్వప్న,గంగుబాయి,పద్మ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్



**సదాశివనగర్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**:పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ శాఖ విఫలమైందంటూ రైతులు మంగళవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తాలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. రోజుకు పట్టుమని 10 గంటలు కూడా విద్యుత్ రావడం లేదని, వచ్చిన కొద్దిపాటి సమయంలోనూ మధ్యలో ఎల్‌సీలు ఇస్తూ సరఫరా నిలిపివేస్తున్నారని రైతులు మండిపడ్డారు. ఎల్‌సీ సమయానికి ప్రత్యామ్నాయంగా అదనపు విద్యుత్ సరఫరా చేయకపోవడంతో పంటలకు అవసరమైన నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న సమస్యకే గంటల తరబడి ఎదురుచూపులు విద్యుత్ అంతరాయం ఏర్పడితే మరమ్మతులు చేసేందుకు లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్లు సకాలంలో స్పందించడం లేదని రైతులు ఆరోపించారు. చిన్న సమస్య వచ్చినా పరిష్కారానికి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందన్నారు. ఓవర్‌లోడ్ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వాటి మరమ్మతుల్లోనూ తీవ్ర జాప్యం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిందిస్థాయి సిబ్బందిపై ఏఈ గంగాధర్‌కు సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే విద్యుత్ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని రైతులు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలంటూ ప్రశ్నించారు. ప్రకృతి కన్నెర్ర.. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితులతో రైతులు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు విద్యుత్ శాఖ కోతలతో పంటలను కాపాడుకోవడం కష్టంగా మారిందని రైతులు వాపోయారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న అన్నదాతకు కరెంట్ కోతలు మరో శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న సదాశివనగర్ సీఐ తన సిబ్బందితో సబ్‌స్టేషన్‌కు చేరుకుని రైతులను సముదాయించారు. అనంతరం సంబంధిత ట్రాన్స్‌కో ఏఈ గంగాధర్‌ను పిలిపించి రైతులతో విద్యుత్ సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా ఏఈ గంగాధర్ పది రోజుల సమయం ఇవ్వాలని, ఈ లోపు కిందిస్థాయి సిబ్బందిని నియంత్రించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు. 18 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయానికి రోజుకు 18 గంటల నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఈ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళనలో పాల్గొన్నారు. మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు రైతుల ఆందోళనకు మద్దతు తెలిపి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. "ఆరుగాలం కష్టపడే అన్నదాతలను విద్యుత్ కోతల పేరుతో మరింత ఇబ్బందులకు గురిచేయొద్దు. పంటలు కాపాడుకునే కీలక సమయంలో విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు"అని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని కాపాడాల్సిన విద్యుత్ సరఫరానే రైతులకు సమస్యగా మారకూడదని ప్రభుత్వం అందించాలని రైతులు కోరారు

# సహనం కోల్పోతున్న బిఆర్ఎస్



**వీణవంక సెప్టెంబర్ 8(జనం సాక్షి)**దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ను నోటి దురుసుతో తీవ్ర పదజాలంతో అహంకారపూరితంగా దూషించిన ఎమ్మెల్సీ తాత మధు ను సస్పెండ్ చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన నాటినుండి నాయకులు సహనం కోల్పోయి ఇష్టారీతిన మాట్లాడుతుంటే కాంగ్రెస్ పార్టీ వారికి తగిన బుద్ధి చెబుతుందని వారు హెచ్చరించారు.బిఆర్ఎస్ మీటింగ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వాటి నుండి రెండున్నర ఏళ్ల తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కేటీఆర్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ పగటి కలలు కనడం ఆపి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించాలన్నారు10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉంటుందన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అధికారులను బెదిరిస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు చూపిస్తున్న ఆదరణకి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణలో తిరుగులేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలోని దూసుకెళ్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిని విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై తాటా మధు వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం




**కరీంనగర్ క్రైమ్ ,సెప్టెంబర్ 8 ( జనంసాక్షి )** :తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాటా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా డిసిసి అర్బన్ కాంగ్రెస్ కమిటీ రోళ్ళ సతీష్.ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచే శాసనసభ స్పీకర్ పదవిని కించపరిచే విధంగా మాట్లాడటం తాటా మధు రాజకీయ అహంకారానికి నిదర్శనమని మండిపడారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు .తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడం నేర్చుకోవాలి. అధికారం కోల్పోయిన బాధలో ఇష్టానుసారంగా మాట్లాడటం బీఆర్ఎస్ నేతలకు తగదు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి” అని రోళ్ళ సతీష్ డీసీసీ అర్బన్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి డిమాండ్ చేశారు.



# అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ క్రైమ్, సెప్టెంబర్ 8 ( జనంసాక్షి ) :** సప్తగిరి కాలనీ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 'నవ భారత సాక్షరత కార్యక్రమం--ఉల్లాస్' ఫోర్ట్‌నైట్ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులకు అక్షరాస్యత, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ నివారణలో భాగంగా విద్యార్థులకు క్లాత్ బ్యాగులు, వారిని ప్రోత్సహిస్తూ చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, “విద్య మరియు అక్షరాస్యత




వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే కాకుండా సమాజ పురోగతికి కూడా ఎంతో అవసరం” అని పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులను, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమం వయోజన విద్య, జిల్లా విద్యాశాఖ, స్ ఈ ఆర్ పి - డిఆర్డిఏ మరియు మెప్మా (కరీంనగర్) వారి సంయుక్త సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మైదం శివకాంత్ పటేల్, సభ్యులు బట్టు వినోద్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యతో సాధికారత అక్షరాస్యతతో సమాజాభివృద్ధి'అనే సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**మల్యాల సెప్టెంబర్ 8 (జనం సాక్షి)** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అసెంబ్లీ ఆవరణలో చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రం సమర్పించి అనంతరం పోలీస్ స్టేషన్ కు ర్యాలీగా వెళ్లి స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఉన్నత రాజ్యాంగ పదవిలో ఉండటాన్ని జీర్ణించుకోలేకనే రాజ్యాంగబద్ధంగా ఎన్నికై అత్యున్నత పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి అవమానకం౦మైన వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు సముచిత రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తోందని ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క,శాసనసభ




స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కు ఉన్నత పదవులు కల్పించబడడం ఇందుకు నిదర్శనమన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ అంశం పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు దళితుల పట్ల పార్టీ నిబద్ధతను తెలియజేస్తాయని అన్నారు.బీఆర్ఎస్‌లో ఉన్న దళిత నాయకులు,కార్యకర్తలు తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని,దళితుల హక్కుల కోసం గళమెత్తాలని పిలుపునిచ్చారు. ఎలాంటి వివక్షాపూరిత లేదా అవమానకర చర్యలు జరిగినా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి బలరాం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ శాఖ పరమైన ప్రగతి నివేదికను తెలియజేశారు. వైద్య, ఆరోగ్య శాఖ సమీక్షపై వైద్యుడు ఉమాకాంత్ మాట్లాడుతూ... టీబీ, లెప్రసీ, హెచ్ఐవి వచ్చినవారు భయాందోళనకు గురికావద్దని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పాముకాటుకు గురైన వారు ఆందోళన చెందవద్దని, వెంటనే ఆస్పత్రికి రావాలని సూచించారు. గ్రామాలలో పదుల సంఖ్యలో జ్వరాలు వస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, ఆయా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తామని సర్పంచ్లకు సూచించారు.పోచారం తాండ గ్రామానికి నీళ్లు రావటం లేదని, ఎన్ని రోజులలో నీటిని సరఫరా చేస్తారని సర్పంచ్ సీతాబాయి సమస్యను తెలుపగా ఎన్ని రోజులు అని చెప్పలేమని సరైన జవాబు ఇవ్వలేదు. అదేవిధంగా బాబుల్ గావ్ గ్రామానికి నీటి సరఫరాపై సర్పంచ్ రవికుమార్ సమస్యను తెలుపగా పనులు కొనసాగుతున్నాయని ఏఈ తెలిపారు. దీంతో అసహనానికి గురైన సర్పంచ్ రవి మాట్లాడుతూ... ప్రతిసారి ఇదే సమాధానం చెబుతూ దాటా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు త్రాగునీరు అందిస్తామనే తమను ఎన్నుకున్నారని, వెంటనే పనులు ప్రారంభించాలని




సభాముఖంగా తెలియజేశారు. సర్పంచ్లు అదనపు గదులు అడుగుతున్నారు కానీ మంజూరు అయ్యాక కట్టడం లేదని తెలిపారు హౌసింగ్ ఏఈ జ్యోతి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో గత సమావేశం కంటే ప్రస్తుతం పురోగతి సాధించినట్లు తెలిపారు. సర్పంచులు లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా మార్కౌట్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేనియెడల లబ్ధిదారులు అర్హతను కోల్పోతారని తెలిపారు. ఇంటి స్లాబు మందు భాగం మూడు అడుగులు, మిగతా మూడు వైపులా ఒక అడుగు చొప్పున వేసుకోవాలని సూచించారు. ఇసుక సమస్యపై సర్పంచులు ప్రశ్నించగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకే ఇసుక ఇవ్వడం జరుగుతుందని, ఇసుక కొరత సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే అధిక ధరకు ఇసుకను స్థానిక ట్రాక్టర్ వాళ్లు సరఫరా చేస్తున్నారని ప్రశ్నించగా బిచ్కుంద తహాశీల్దార్ కు సమస్యను తెలియజేస్తానని ఎంపీడీవో తెలిపారు. పశుసంవర్ధక శాఖ, విద్యుత్ శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, అటవీశాఖ, ఎక్సైజ్ శాఖతో పాటు పలు శాఖల అధికారులు, సగానికి పైగా సర్పంచులు సమావేశానికి హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బలరాం, ఎంపీడీవో బిఆర్ అభినవ్ చందర్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ఏపీఎం సుదర్శన్, మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాచప్ప, వివిధ శాఖల మండల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటం!!!

ఉపశమనం కలిగించేందుకుగాను ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టితే, అట్టి పథకాన్ని నేటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తూ, దాదాపు 14 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయక నిరుపేద,విద్యార్థిని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం అని వారికి అండగా ఉంటామని చెబుతున్న రేవంత్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి 1000,రోజులు పండుగలు చేసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజలను ఇబ్బందుల పాలు చేయడమే కాకుండా వారిని మోసం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చక రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రావణ కాష్టంగా మార్చిందని ఆరోపించారు. 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టుతూ కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి రానున్న రోజులలో తగిన గుణపాఠం చెపుతారని చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ హెచ్చరించారు. నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అమలు కాక, వారికి రావలసిన సర్టిఫికెట్లు ఇవ్వక యాజమాన్యాలు నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, విద్యాశాఖను దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా సమస్యలు పరిష్కారం చేయక నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ అమలు కాక, ఉద్యోగాలు రాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నా, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని,సొంత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని శ్రీకాంత్ మహారాజ్ విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఆచరణకు అమలు కాని అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన తర్వాత,హామీలను విస్మరించి, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మోసం చేస్తున్నారని విమర్శించారు.అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తూ, రేవంత్ రెడ్డి అట్టడుగు వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను, విద్యార్థిని విద్యార్థులను, విస్మరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న రోజులలో ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలోని బహుజన రాజ్యం అధికారంలోకి వస్తుందని శ్రీకాంత్ మహారాజ్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ధర్నా కార్యక్రమం దాదాపు గంటసేపు జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాతంగి రేవంత్ మహారాజ్ జిల్లా నాయకులు ఆవునూరి సతీష్ మహారాజ్,ఏదుల్ల శంకర్ మహారాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్నటువంటి 14 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసేంతవరకు ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిగ్గులేని సీఎం రేవంత్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఎందుకు విడుదల చేస్తలేరని నిలదీశారు.విద్యార్థుల జీవితాలతో ఆడుతున్నటువంటి ఏ ప్రభుత్వాలు మనుగడ సాధించలేదని, ప్రభుత్వాలు పతనం కాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ జిల్లా అధ్యక్షులు మాతంగి రేవంత్ మహారాజ్ జిల్లా నాయకులు ఆవునూరి సతీష్ మహారాజ్ ఎదు ల్ల శంకర్ మహారాజ్, మూల హరీష్ గౌడ్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి విశ్వజ్ఞ చారి, పోలోజు నరేష్, మెరుగు నవీన్, జవాజి శివ, మడుపు రూపేష్, మచ్చ మహేష్, కాగితోజు అఖిల్, శ్రీరామోజు సాగర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్యకొండ సాయి, బి ఆర్ ఎస్ వి నాయకులు ఈదునూరి ప్రవీణ్, జగిత్యాల జిల్లా ధర్మ సమాజ పార్టీ అధ్యక్షులు దువ్వాడ శివ మహారాజ్ తోపాటు పార్టీ శ్రేణులు ప్రజలు అభిమానులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో హోరెత్తిన గులాబీ నిరసన..

**సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్..**

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..**



**గోదావరిఖని, జనంసాక్షి :** శాసనసభ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై కాంగ్రెస్ ప్రభుత్వం అవమానకరంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డాయి.రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వంలో గోదావరిఖని మున్సిపల్ కార్పొరేషన్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా ప్రజాప్రతినిధులకు ఇస్తున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.సీనియర్ నాయకురాళ్లు, మాజీ మంత్రుల పట్ల అసెంబ్లీలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అహంకారపూరితంగా ఉందన్నారు.కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి,వాళ్ల హరీష్‌రెడ్డి,మూల విజయ్‌రెడ్డి, కరక పద్మజ-శ్రీనివాస్, పోగుల వకుళ,సత్యవతి, మేకల సమ్మయ్య యాదవ్, మురళీధర్ రావు, తోకల రమేష్, తాళ్ల రాజయ్య, ఆముల నారాయణ, కార్పొరేటర్ నిమ్మరాజుల రవితో పాటు మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,మహిళా నాయకురాళ్లు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# మణిరత్న అవార్డుతో!!!

**- ఐత్రాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ కు పట్టాభిషేకం!!!**

**- సేవా భావానికి నిలువెత్తు!!!**

**- నిదర్శనం మణిరత్న అవార్డు!!!**

**- ఆదర్శ భావాలతో ముందుకెళ్తున్న సర్పంచ్ దీకొండ!!!**

సుల్తానాబాద్,సెప్టెంబర్ 08(జనంసాక్షి) : మండలంలోని ఐతు రాజు పల్లి సర్పంచ్ సామాజిక సేవ పరులు దీకొండ భూమేష్ కు అరుదైన గౌరవం అవార్డు దక్కింది.కొండ లక్ష్మణ్ బాపూజీ మణిరత్న అవార్డుతో సత్కరించి పట్టాభిషేకం చేశారు.నేతన్న టీవీ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని,హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు వివిధ రంగాలలో కనబరిచిన ప్రతిభ ను, సామాజిక సేవా కార్యక్రమాలను, విశిష్టతను గుర్తించి, కొండ లక్ష్మణ్ బాపూజీ మని రత్న అవార్డును మండలంలోని ఐతురాజుపల్లి గ్రామ సర్పంచ్ లయన్స్ ప్రతినిధి దీకొండ భూమేష్ కుమార్ కు హర్ష ధ్వనుల మధ్య, శాలువాతో సత్కరించి అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా అవార్డు అందుకున్న సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవులకు,నేతన్న టీవీ నిర్వాహకులు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు, కామారపు మురళి, గుండు సుధారాణి,అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు స్వామికి దీకొండ భూమేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.మణిరత్న అవార్డు అందుకోవడం పట్ల మండలంలోని పలువురు సర్పంచులు,ప్రజాప్రతినిధులు,అభిమానులు పద్మశాలి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# 420 హామీలపై ధ్వజమెత్తిన బిఆర్ఎస్ పార్టీ నేతలు

ఎలిగేడు,సెప్టెంబర్ 08(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ ఆచరణకు అమలు కానీ ఫోర్ 20 హామీలు,6 గ్యారంటీల పేరుతో ప్రజల్ని మోసం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం ఎలిగేడు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తూబి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ తానుపర్తి మోహన్రావు, ఆధ్వర్యంలో,అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000, రోజులు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చక, సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.చివరికి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు కూడా విడుదల చేయక సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి చేస్తున్నారని విమర్శించారు.మహిళలకు తు లం బంగారం, 2500 ఇవ్వలేదని, దీంతో మహిళలు రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోస్తున్నారని విమర్శించారు. సిగ్గు శరం ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని లేనియెడల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తాని ప్రవంతి మోహన్రావు,కవ్వంపల్లి బాపయ్య, న్యాతరి పోచయ్య, పల్లె కార్తీక్,బాసంపల్లి వినోద్, కవ్వంపల్లి రాము, కవ్వంపల్లి నారాయణ,కవ్వంపల్లి సంపత్,ఇరుగురాల సదానందం, కుడుదుల రాజేశం,రవీందర్ రెడ్డి,కుమారస్వామి,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు రోడ్డు భద్రత, గంజాయి, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన

అలాగే మద్యం సేవించి లేదా గంజాయి వంటి మత్తు పదార్థాలు తీసుకుని వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం చట్టపరమైన పరిణామాల గురించి వివరించారు. ఎవరూ మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా, వాటికి దూరంగా ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండి సురక్షిత సమాజ నిర్మాణానికి సహకరించాలని సుల్తానాబాద్ సీఐ, ఎస్ఐ కోరారు.అదేవిధంగా రైస్ మిల్ సూపర్వైజర్లు యాజమాన్యాలు తమ వద్ద పనిచేస్తున్న కార్మికులకు రోడ్డు భద్రతా నియమాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై నిరంతరం అవగాహన కల్పించాలని పోలీసులు కోరారు.సురక్షితమైన ప్రయాణం-ప్రమాదరహిత సమాజం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు ఎస్ఐ చంద్ర కుమార్. ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలి..

పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి కనీస విద్యా పరిజ్ఞానంతో పాటు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలు ఉండేలా బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి కార్యాలయానికి సంబంధించిన రికార్డులు, ఫైళ్లు, ఇతర సామగ్రి తరలింపు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.కార్యాలయంలోని అన్ని రికార్డులను మరో రెండు రోజుల్లోగా నూతన కార్యాలయానికి తరలించాలని ఆదేశించారు.నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయం నుంచి పూర్తిస్థాయి పరిపాలనా కార్యకలాపాలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.తదుపరి అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను పరిశీలించారు.రీ సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉన్నందున ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు.రీ సర్వే చేపట్టే ముందు రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, రైతుల సమక్షంలోనే భూముల సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి భూమి హద్దులను,కోఆర్డినేట్లను ఖచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని సూచించారు.రీ సర్వేలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నందున భూముల హద్దులు, కోఆర్డినేట్ల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

రీ సర్వే పూర్తయిన అనంతరం ప్రతి రైతుకు వారి భూమికి సంబంధించిన మ్యాప్‌ను ఖచ్చితమైన కోఆర్డినేట్లతో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భవిష్యత్తులో భూవివాదాలకు అవకాశం లేకుండా రీసర్వే ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్,రీ సర్వే ప్రక్రియలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,క్షేత్రస్థాయిలోఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ నిర్ణీత మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రక్రియలను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఏడి సర్వేయర్ సోమేశ్వర్,పాలకుర్తి తహసిల్దార్ సునీత, అంతర్గాం తహసిల్దార్ ప్రసాద్, సర్వే సిబ్బంది,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్ కీలక పాత్ర..

శిక్షణకు సంబంధించిన దరఖాస్తులో అందుబాటులో ఉన్న శిక్షణా కార్యక్రమాలను సైబర్ వారియర్స్ అందరూ తప్పనిసరిగా హాజరై, సైబర్ నేరాల నివారణ,దర్యాప్తు,తాజా సైబర్ నేరాల ధోరణులపై తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.జీఆర్ఎం,ఎంఆర్ఎం, సమన్వయ పోర్టల్, ఎన్‌సీఆర్ పోర్టల్ టిప్‌లైన్స్‌కు సంబంధించిన కేసులు,ఫిర్యాదులపై ఎలాంటి పెండెన్సీ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, సంబంధిత పోర్టల్లలో పెండెన్సీని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో అవసరమైన చర్యలను పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి సైబర్ వారియర్ సైబర్ నేరాల నివారణ,ప్రజల్లో అవగాహన కల్పించడం, పెండెన్సీని పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించడంలో సైబర్ వారియర్స్ పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.ఫస్ట్ రెస్పాండర్‌గా తక్షణమే స్పందించేలా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.సైబర్ నేరాల దర్యాప్తు,నివారణకు ప్రత్యేక శిక్షణ అవసరమైతే ముందుకు రావాలని, అవసరమైన శిక్షణ, ప్రోత్సాహకాలు, పూర్తి సహకారం అందించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.సైబర్ వారియర్స్ తమ ప్రధాన విధులపై దృష్టి సారించేలా అనవసరమైన పనిభారం, అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గణేష్ ఉత్సవాలు సమన్వయంతో నిర్వహించాలి

**వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి.. : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**

**గోదావరిఖని, జనంసాక్షి :** గణేష్ చతుర్థి పర్వదినం సందర్భంగా ఈ నెల 14న ప్రారంభమయ్యే గణేష్ ఉత్సవాలు, 25న నిర్వహించే గణేష్ విగ్రహాల నిమజ్జనంతో ముగియనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్లకు చెందిన హిందూ మత పెద్దలు,గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ: ప్రతి పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ నెల 14న గణేష్ చతుర్థి,25న గణేష్ విగ్రహాల నిమజ్జనం ఉంటుందని, విగ్రహాల ఏర్పాటు నుంచి మండపాల నిర్వహణ,విగ్రహాల రవాణా,భక్తుల రద్దీ నియంత్రణ,శోభాయాత్ర, నిమజ్జనం వరకు ప్రతి దశలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తెలంగాణ పోలీస్ శాఖ గణేష్ మండపాల వివరాలను సేకరించి,వాటిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. కమిషనరేట్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసే మండపాలు, విగ్రహం ఎత్తు, వాహనాల ఎత్తు, నిర్వాహకుల వివరాలు, శోభాయాత్ర రూట్, నిమజ్జనానికి ఉపయోగించే వాహనాలు తదితర వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు పూర్తి వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్ను సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సీపీ సూచించారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా ప్రతి మండపాన్ని జియోట్యాగింగ్ చేసి 'టీజీ-కాప్' పోర్టల్లో అప్లోడ్ చేస్తామని తెలిపారు. జియోట్యాగింగ్ ద్వారా సంబంధిత ఎస్హెచ్ఓలు మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుంటుందన్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా శోభాయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ను సిద్ధం చేసి, ఏర్పాట్లను పర్యవేక్షిస్తామని తెలిపారు.

మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు:

గణేష్ మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.



## విద్యార్థులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండ

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ**

సుల్తానాబాద్,సెప్టెంబర్ 08(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎనుముల రేవంత్ రెడ్డి విద్యార్థులకు అండగా నిలుస్తూ వారికి అన్ని సదుపాయాలు అందజేస్తూ అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నారని వార్డు కౌన్సిలర్,ఉట్ల వరప్రదీప్ అన్నారు. మంగళవారం ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ యూనిఫాంలను, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు, 7,వ వార్డు పరిధిలోని ఎం,పి,పి ఎస్,పాఠశాల,ద్యార్థులకు, పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి,వారి మధ్యాహ్న భోజన వసతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సుల్తానాబాద్ ఎల్ టీ ఎఫ్ అధ్యక్షురాలు బండ మాధవి, డాక్టర్ సింధుజ, ఆర్ పి వసుధ రాజు,గెల్లు వెంకటేష్,అమ్ముల ఉదయ్,దాసరి విజయ్,యాదగిరి విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించిన ఏరియా ఇంజనీర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 పరిధిలో ఉద్యోగులకు నిర్వహిస్తున్న అంతర్గత బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్లో రెండవ రోజు నిర్వహిస్తున్న బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఏరియా ఇంజనీర్ కాశీ విశ్వేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని, కరచాలనం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏరియా ఇంజనీర్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి, వారిలో క్రీడా స్ఫూర్తి, పెంపొందించడానికి యాజమాన్యం ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు.ఉద్యోగ ఒత్తిడి నుండి ఉపశమనం పొంది శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు.పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి హనుమంతరావు,స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ గాండ్ల రాజయ్య,వివిధ గనుల నుండి వచ్చిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణిలో గుర్తింపు సంఘానికి ఎన్నికలు నిర్వహించాలి..

**టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి..**

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి సంస్థలో (ఎస్సీసీఎల్) కార్మిక సంఘాల ఎన్నికలు రెండేళ్ల కాలపరిమితి పూర్తయినందున కొత్త కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించాలని,ఎన్నికలు జరిగే వరకు అన్ని యూనియన్లకు సమాన ప్రాతిపదికన హోదా కల్పించాలని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్)లో పనిచేస్తున్న టిబిజికెఎస్ యూనియన్ తరపున పైన పేర్కొన్న విషయానికి సంబంధించి మీ దృష్టికి కొన్ని ముఖ్యాంశాలను తీసుకొస్తున్నా మన్నారు.సింగరేణిలో కార్మిక సంఘాల ఎన్నికలు సీక్రెట్ బ్యాలెట్ ద్వారా 27.12.2023న నిర్వహించారని.అదే రోజున డిప్యూటీ సిఎల్సి (హైదరాబాద్) వారి కార్యాలయం ద్వారా ఎన్నికల ఫలితాలు,గుర్తింపు పొందిన యూనియన్ హోదాను ప్రకటించారు.అయితే, ఫలితాలు 27.12.2023న ప్రకటించినప్పటికీ, యూనియన్ల అంతర్గత అంశాల కారణంగా ఎన్నికైన యూనియన్లకు గుర్తింపు/ప్రాతినిధ్య హోదా పత్రాలు 09.09.2024న అందాయని గుర్తు చేశారు.గత ఎన్నికలకు ముందు డిప్యూటీ ఎల్సి రెండు సంవత్సరాల కాల పరిమితితోనే ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలియజేశారని వారు పేర్కొన్నారు సింగరేణి సంస్థలో ప్రజాస్వామ్యయుతమైన,పారదర్శకమైన ప్రాతినిధ్య వ్యవస్థను కొనసాగించే ప్రయోజనార్థం, వీలైనంత త్వరగా కొత్తగా కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాము..వర్తించే నిబంధనలు ,ప్రక్రియల ప్రకారం త్వరగా ఎన్నికలు నిర్వహించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని, అలాగే ఎన్నికలు పూర్తయి ఫలితాలు వచ్చే వరకు అన్ని యూనియన్లకు సమాన హోదా వర్తింపజేసేలా తగిన చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని రాజిరెడ్డి కోరారు.





## ఉద్యోగ..ఉపాధి అవకాశాల దిశగా యువత ముందడుగు వేయాలి..

**రామగుండం నగర ప్రథమ పౌరుడు మేయర్ మహంకాళి స్వామి..**

**గోదావరిఖని, జనంసాక్షి :** వ్యవస్థాపకత అభివృద్ధి-అవకాశాలు..సవాళ్లు అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే శాతవాహన యూనివర్సిటీ స్థాయి వర్క్షాప్ ప్రారంభ సమావేశానికి నగర మేయర్ మహంకాళి స్వామి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్, 35వ డివిజన్ కార్పొరేటర్ రమాదేవి-శ్రీనివాస్,ఎన్ఎస్యుఐ జిల్లా ప్రెసిడెంట్,11వ డివిజన్ కార్పొరేటర్ విజయ్,3వ డివిజన్ కార్పొరేటర్ వద్దూరి రవి,కళాశాల ప్రిన్సిపల్ జైకిషన్ ఓఝాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చదువుకునే రోజుల్లో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అత్యధిక డిస్టింక్షన్లు వచ్చేవని గుర్తు చేశారు.ఎన్నో ఉద్యమాలు చేసి ఆర్ట్స్ గ్రూప్తో పాటు సైన్స్, కామర్స్ గ్రూపులు సాధించుకున్నట్లు చెప్పారు.ప్రభుత్వ కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులు గొప్ప విలువలు కలిగిన నైపుణ్యం తో కూడుకున్న నాణ్యమైన విద్యను అందిస్తారని చెప్పారు.అందరూ ప్రభుత్వ కళాశాలల్లో చేరి ప్రభుత్వ సంస్థను సోపానంగా చేసుకొని జీవిత లక్ష్యాలను చేరుకోవడానికి కలలు కనాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు శాతవాహన యూనివర్సిటీ వారు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ఇతరులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఇటువంటి కార్య శాలల్లో పాల్గొని సర్టిఫికెట్స్ పొంది తద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓఝా మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థి ప్రతిష్ఠాత్మకమైన వర్క్షాప్కు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం వారిలో స్ఫూర్తి నింపడం నిజంగా ఎంతో గొప్ప విషయం అన్నారు. ఎన్ఐటి వరంగల్ మేనేజ్మెంట్ విభాగం నుండి డాక్టర్ రాజ్కుమార్, కాకతీయ యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ నుండి డాక్టర్ సాయి చరణ్, అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి డాక్టర్ ఏ. ప్రసాద్ రిసోర్స్ పర్సన్స్గా పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు.కామర్స్ విభాగం వారు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కామర్స్ అధ్యాపకులు ఆంజనేయులు, డాక్టర్ ఎం.నరేష్, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ వి.కిరణ్కుమార్,డాక్టర్ బి.రవీందర్, వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ జి.సుబ్బారావు,ఇతర లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 11న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్**

పెద్దపల్లి,సెప్టెంబర్ 08(జనంసాక్షి) : జిల్లా ఉపాధి కార్యాలయం,టాస్క్ రీజినల్ సెంటర్, పెద్దపల్లి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సెప్టెంబర్ 11వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న పాత ఎంపీడీవో కార్యాలయంలోని టాస్క్ రీజినల్ సెంటర్లో సెప్టెంబర్ 11వ తేదీన ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాలో ఎల్ఎన్ ఎలక్ట్రానిక్స్ గ్రూప్, ఐసీఐసీఐ బ్యాంక్, అపోలో ఫార్మసీ సంస్థలు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని పేర్కొన్నారు. ఎల్.ఎన్ ఎలక్ట్రానిక్స్ గ్రూప్లో అసెంబ్లీ ఆపరేటర్లు, ఐసీఐసీఐ బ్యాంక్లో రిలేషన్షిప్ మేనేజర్లు, అపోలో ఫార్మసీలో ఫార్మసిస్టులు,ఫార్మసీ అసిస్టెంట్ల పోస్టులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 11వ తేదీన ఉదయం 10 గంటలకు తమ అప్డేటెడ్ సీవీ/రెజ్యూమ్ రెండు కాపీలు, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, అప్డేటెడ్ ఆధార్ జిరాక్స్, అనుభవ ధ్రువపత్రం ఉన్నట్లయితే దానితో జాబ్ మేళాకు హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు.అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,మరిన్ని వివరాల కోసం 9182117078, 8985336947, 8121262441 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన..**

గోదావరిఖని, జనంసాక్షి : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, రామగుండం శాసనసభ్యులు రాజ్ఠాకూర్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు, కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి బీఆర్ఎస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండించారు.బీఆర్ఎస్ నాయకులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, స్పీకర్పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, ద్వితీయ పౌరులు డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,ఎస్సీ విభాగం నాయకులు,డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దళితుల విషయంలో బీఆర్ఎస్ చరిత్రను ప్రజలు మర్చిపోలేదన్నారు

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**◆శాంతి కమిటీ సమావేశంలో సీ.పీ, అదనపు కలెక్టర్**

**◆అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు**

**◆ డీ.జే లపై నిషేధం అమలు**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 జనంసాక్షి :**
గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. వినాయక చతుర్థి ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ జాతర సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా కృషి చేస్తామని అన్నారు.సీ.పీ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావులు మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు అధికార యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. 8 అడుగుల కంటే తక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలను మాత్రమే బాసర గోదావరిలో నిమజ్జనానికి అనుమతిస్తామని, అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను ఉమ్మెడ వద్ద నిమజ్జనం చేయాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. ఇతరులను కించపరిచేలా, అసభ్యకరంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలను ప్రతిష్టించేలా యువతను ప్రోత్సహిస్తూ పర్యావరణ హితానికి పాటుపడాలని హితవు పలికారు. ప్లాస్టిక్ వినియోగాన్ని కూడా విడనాడితే పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని అన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.సమస్యాత్మక ప్రాంతాలు, ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. సామాజిక మాధ్యమాల పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ, అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభా యమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు.వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ భుజంగరావు ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని అన్నారు. చెరువులు, గోదావరి పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని అవగాహన కల్పిస్తూ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.సమావేశంలో నగర మేయర్ ఉమారాణి, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, మస్తాన్ అలీ, వివిధ శాఖల అధికారులు, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులు పంపిణీ



**భిక్కనూరు సెప్టెంబర్ 08 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ర్యాగట్లపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ ఆకిటి భాగ్యమ్మ నీలంరెడ్డి ఉపసర్పంచ్ సాయిలు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగి రమేష్ ,మల్లారెడ్డితో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులు పంపిణీ చేశారు నిర్వహించారు, ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 2004లో కాంగ్రెస్ పార్టీ హయాంలో మంజూరు చేసిన రేషన్ కార్డులు ఇన్నేళ్లుగా కొనసాగుతున్నాయని తెలిపారు,ఆతర్వాత బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదు అని ఆరోపించారు,కొత్త రేషన్ కార్డు కోసం వివాహాలు జరిగి కొత్త కుటుంబాలు ఏర్పడిన వారికి కొత్త రేషన్ కార్డు మంజూరు కాలేదు తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలోనే అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరుతో పాటు, పాత రేషన్ కార్డుల కుటుంబ సభ్యులకు నమోదు ప్రక్రియ విజయవంతంగా కొనసాగింది,అని పేర్కొన్నారు ,ర్యాగట్లపల్లి గ్రామంలో గతంలో 220 రేషన్ కార్డులు ఉండగా, నూతనంగా 43 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రతినెల సన్న బియ్యం అందించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాధ్యమైందని ఈసందర్భంగా తెలిపారు, ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ కే.వనజకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్




**సదాశివనగర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల? కామారెడ్డిలో జువాలజి విభాగాధిపతి అయిన డాక్టర్ కే. వనజ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో పాల్గొని, గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 85 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్, ముఖ్య అతిథిగా భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ ఎల్లా పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా డాక్టర్ కే. వనజ గౌరవ డాక్టరేట్ పట్టాను స్వీకరించారు.విద్యా మరియు పరిశోధనా రంగంలో డాక్టర్ కే. వనజ చేసిన కృషికి గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల?కామారెడ్డి ప్రిన్సిపాల్ సి. శోభారాణి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం డాక్టర్ కే. వనజను అభినందించి, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# భిక్కనూరు మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలం మార్పు

## లొంక పెరమాండ్లు ఆలయ సమీపంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గిరి పర్యవేక్షించారు



**భిక్కనూరు సెప్టెంబర్ 08 (జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మాణం చేపడుతున్నటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలంపై జిల్లా అధికారులు పునర్ ఆలోచన చేస్తున్నారు,గతంలో పరిశీలించిన స్థలం గుట్ట ప్రాంతం కావడం అదేవిధంగా పరిశ్రమలకు అత్యంత సమీపంలో ఉండటంతో భవిష్యత్తులో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్న అంశాన్ని అధికారులు పరిగణనలోనికి తీసుకున్నట్లు సమాచారం,దీంతో నిర్మాణ స్థలాన్ని మార్చేదిశగా ముందస్తు చర్యలు చేపడుతున్నారు, మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గిరి,జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర పిసిసి కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, మండల తాసిల్దార్ సునీతాదేవి,జిపిఓ కాశీరాం, పరమాత్మ గౌడ్ అధికారులు కలిసి మండల కేంద్రంలోని శ్రీసిద్ధరామేశ్వర స్వామి దేవాలయంపై భాగంలో గల లొంక పెరమాండ్లు సమీపంలో ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్1062లో సుమారు 22 ఎకరాల స్థలం అనుకూలంగా ఉన్నట్లు పరిశీలనలో ఉన్నది, అయితే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణస్థలాన్ని అధికారికంగా మార్చినట్లు ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన వెలువడ లేదు,అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది,పత్రికలలో వచ్చిన కథనాలు భవిష్యత్తులో విద్యార్థులకు భద్రత వంటి పలుఅంశాలను పరిగణనలోనికి తీసుకుని అధికారులు పునర్ ఆలోచనలు చేస్తున్నారు.

# కరీంనగర్‌లో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**కరీంనగర్ క్రైమ్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి ) :**
బిఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాల నేపథ్యంలో కరీంనగర్‌లో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పలువురు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.?అరెస్ట్ అయిన వారిలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, బిఆర్ఎస్ నేతలు కాటం సురేష్, గందే మహేష్, దూలం సంపత్, ఆరే రవి గౌడ్, మణిదీప్, ప్రణయ్ తదితరులు ఉన్నారు.పోలీసులు నాయకులను అదుపులోకి తీసుకున్న అనంతరం సమీపంలోని 2-టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ ముందస్తు అరెస్టులు చేసినట్లు అధికారులు తెలిపారు

## బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు దుర్మార్గం

### అరెస్టులు,కేసులు తమకేమీ కొత్త కాదన్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య..

చిగురుమామిడి సెప్టెంబర్ 8 (జనంసాక్షి):



చిగురుమామిడి మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తీవ్రంగా ఖండించారు.మాజీఎంపీటీసీ కత్తుల రమేష్ యాదవ్,మాజీ సర్పంచ్ సన్నీళ్ల వెంకటేష్, బోయిని శ్రీనివాస్, ఎస్కే సిరాజ్, శ్యామకూర సంపత్ రెడ్డి తదితరులను హుస్నాబాద్ లో జరిగే నిరసన కార్యక్రమానికి వెళ్తున్నారన్న సందర్భంగా పోలీస్ లు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం నాయకులను అరెస్టులు చేస్తూ,గృహనిర్బంధాలకు పాల్పడుతూ మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని మండిపడ్డారు.ఈ అరెస్టులు కేసులు తమకు కొత్తేమీ కాదని,ప్రజలను వంచిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అధికారంలోకి వస్తే 6గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి,వెయ్యి రోజులు గడిచినా ఇప్పటివరకు వాటి ఊసే లేదని దుయ్యబట్టారు.సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం అక్రమ అరెస్టులు చేయిస్తూ ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తే ప్రజలే ప్రతిపక్షమై తిరగబడతారని స్పష్టం చేశారు.ఇలాంటి అక్రమ అరెస్టులు పునరావృతమైతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆలయ చరిత్రలో అత్యధిక ఆదాయం రూ 52 లక్షలు..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనంసాక్షి) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాస చివరి సోమవారం సందర్భంగాభక్తుల రద్దీ నెలకొంది.భక్తుల వివిధ అర్జిత సేవలు, అభిషేకాలు,కళ్యాణోత్సవాలు మరియు ఇతర ప్రత్యేక పూజల ద్వారా రూ 52,22,473 ఆదాయం సమకూరినట్లు ఆలయ పిఆర్వో శ్రీనివాస్ తెలిపారు.శ్రావణ మాసంలో ఒక్కరోజులో నమోదైన ఆదాయాలలో ఇది అత్యధిక ఆదాయం కాగా,దేవాలయ చరిత్రలో హుండీ ఆదాయం మినహాయించి ఒక్కరోజులో నమోదైన ఆదాయాలలో అత్యధిక ఆదాయమని తెలిపారు.



## మల్లాపూర్ మండలస్థాయి ఎస్ జి ఎఫ్ ఐక్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం

మల్లాపూర్ సెప్టెంబర్08 (జనంసాక్షి)



విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక, శారీరక ధృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయి .2026?27 విద్యా సంవత్సరానికి సంబంధించి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఎస్ జి ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడా పోటీలు మంగళవారం సాతారం ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలం లోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొం టున్నారు.మండలస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసేందుకు సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో మూడు రోజుల పాటు వివిధ క్రీడా పోటీలు నిర్వహించ నున్నారు.ఈ క్రీడా ఉత్సవాలను మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీకాంత్ గ్రామ సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు , గ్రామ వార్డు సభ్యులు వివిధ గ్రామాల సర్పంచులు, సాతారం గ్రామ ఉపసర్పంచ్ జగన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీహరి, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఇన్చార్జి ప్రధానో పాధ్యాయు రాలు అపర్ణ ఎస్ జి ఎఫ్ ఐ మండల కన్వీనర్ వినోద్, మండలంలోని అన్ని పాఠశాలల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు , మాజీ జెడ్పీటీసీ సభ్యులు జలపతి రెడ్డి,గొర్రెపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి నాయకులు దప్పుల నర్సయ్య, మాట్లా సోమయ్య,గడ్డం సోమరెడ్డి, సాతారం ఉపసర్పంచ్ జగన్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

### మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసుల వ్యవహారశైలిని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆందోళన



ఇల్లంతకుంట సెప్టెంబర్ 08(జనంసాక్షి ) అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్కు చెందిన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ సోమవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించదగినదని అన్నారు. మహిళలకు గౌరవం ఇస్తామని ప్రకటించే కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు, డిక్లరేషన్ల అమలుపై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో ప్రశ్నిస్తారనే భయంతోనే వారిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల జరిగిన ఘటనపై సీఎం వెంటనే విచారణకు ఆదేశించాలని వారు డిమాండ్ చేశారు. నిరంకుశ, కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ర్యాగటి రమేష్, ఎండి. సాదుల్, ఎంద్ర చందన్, రడం ప్రవీణ్, పట్నం శ్రీనివాస్, కుడుముల నాగరాజు, పండుగ భాస్కర్, ఎద్ల ప్రశాంత్రెడ్డి, బండారి మహేష్, బర్ల ప్రభాకర్, జెట్టి నాగరాజు, నాగుల సాయి, తోడేటి సతీష్, పిల్లి వేణు, కదురు శేఖర్, దయ్యాల మహేష్, సమీర్, సొల్లు ప్రకాష్, రడం శ్రీకాంత్, నలువాల రాజు, అవినాష్, చెరుకు అభిలాష్రెడ్డి, మల్లమారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం ముందు బెల్టు దుకాణం

### ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రంథాలయ చైర్మెన్ అంతిరెడ్డి రాజిరెడ్డి

ఎడపల్లి, సెప్టెంబర్ 8 ( జనంసాక్షి ) :



ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయం దగ్గర గల బెల్టు దుకాణంను తొలగించాలని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అంతిరెడ్డి రాజారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని బెల్టు దుకాణం వల్ల గ్రంథాలయంకు వచ్చే యువతీయువకులతో పాటు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. బెల్ట్ దుకాణం వల్ల అక్కడికి వచ్చే మద్యం దారులు మద్యం మత్తులో నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని దాంతో గ్రంథాలయంకు వచ్చేందుకు జంకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ విషయమై ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన లాభం లేకుండా పోయిందని అయితే ఇక్కడ ఉన్న బెల్టుషాపును తొలగించకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్. అంతిరెడ్డి రాజిరెడ్డి హెచ్చరించారు.



## నాగరిగారి ప్రీతం ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, సెప్టెంబర్ 08, (జనంసాక్షి) :

హైదరాబాద్లోని చెంగిచెర్లలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగరిగారి ప్రీతం గారి మాతృమూర్తి వసంత రాణి ఇటీవల మృతి చెందగా, వారి దశదిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాగరి ప్రీతం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మాతృమూర్తి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఆల్ఫోర్స్ మహిళా కళాశాలలో ఘనంగా లియో క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లయన్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థలో ఒక భాగమైన లియో క్లబ్బుల విస్తరణ ద్వారా కళాశాల యువతలో నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, ఆత్మ విశ్వాసం పెరుగుతాయని జిల్లా గవర్నర్ లయన్ మోర భద్రేశం అన్నారు. మంగళవారం రోజు ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల సమావేశంలో శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన ఆల్ఫోర్స్ లియో క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... మనకు ఎదురైన అవకాశాలను చేజిక్కించుకున్న యువతకు అపారమైన అనుభవంతో పాటు నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల లియో క్లబ్ కార్యవర్గ సభ్యులకు తమ తమ విధులను వివరిస్తూ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి లయన్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... తమ కళాశాలలో అనేక రకాలైన యువ విభాగాలు ఉన్నాయని, వీటి ద్వారా యువతుల్లో ఆత్మవిశ్వాసం దృఢపడుతుందని అన్నారు. లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి సమన్వయ కర్తగా వ్యవహరించగా సభాధ్యక్షులు లయన్ మహేందర్, అతిథులుగా లయన్ ఈ రమేశ్, లయన్ బి. సరళ, లయన్ బి. శ్రీనివాస్, లయన్ సిహెచ్. సత్యనారాయణ రావులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో లయన్ నాయకులు లయన్ ఎన్. వేణుగోపాల్, లయన్ వి. శ్రీనివాస్, లయన్ పి. సురేందర్‌లు పాల్గొనగా పూర్వ అధ్యక్షురాలు లియో సహశ్రీ, కళాశాల లియో యువత పాల్గొన్నారు.

**లియో క్లబ్ నూతన కార్యవర్గం**

లియో క్లబ్ అధ్యక్షురాలిగా లియో అక్షిత, కార్యదర్శిగా లియో వర్షిణి, కోశాధికారిగా లియో నవ్యశ్రీ పదవీ భాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు ఉపాధ్యక్షురాల్లుగా శ్యామల కిరణ్ మయి, స్ఫూర్తి, సంతోషిణి, వర్షిణి, రిషితలు భాధ్యతలు చేపట్టారు. ఇతర కార్యవర్గ సభ్యులుగా ధాత్రి, చందన, బనియా రిజా, శృతి, గీతా రెడ్డి, సాత్విక్, సమన్విత ప్రియ, అస్మా, సుజల, తబస్సుమ్, భవాని, ప్రణవి, దుర్గా భవానీ, అర్షిన్, నజ్నీన్, మణిదీపలు భాధ్యతలు స్వీకరించారు.



## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు

**మంథని, సెప్టెంబర్ 08, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామంలో మున్నగీ రాఘవ రెడ్డి మరణించగ వారి పార్థీవ దేహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో బాసానీ శ్రీకాంత్ ఇటివల రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతన్ని పుట్ట మధు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై వ్యాపారులకు అవగాహన



**మంథని, సెప్టెంబర్ 08, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై పట్టణంలోని వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలను వ్యాపారులకు వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన వస్తువులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆదివరహా స్వామి దేవస్థానం హుండీ ఆదాయం లెక్కింపు

### ఆలయ కమిటీ చైర్మన్ ముస్యాల దామోదర్



**కమాన్ పూర్, సెప్టెంబర్ 08, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఆదివార స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీ ఆదాయాన్ని ఈ నెల 9వ తేదీన (బుధవారం) ఉదయం 10:00 గంటలకు స్వామివారి కళ్యాణమంటపంలో లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముస్యాల దామోదర్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) కొసన కాంతరెడ్డి లు తెలిపారు. ఇటీవల అత్యంత వైభవంగా జరిగిన శ్రీ ఆదివార స్వామి వారి జయంతి ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాలతో పాటు రోజూవారీగా దర్శనానికి వచ్చే భక్తులు తమ మొక్కుబడులలో భాగంగా హుండీలో వేసిన కానుకలు, ఆదాయాన్ని అధికారికంగా లెక్కించేందుకు ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. హుండీ లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, పక్కాగా సాగేందుకు గాను వివిధ శాఖల అధికారులకు ముందస్తు సమాచారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది సమక్షంలో ఈ లెక్కింపు సాగనుంది.



## బదిలీ పై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం

రామగిరి జనం సాక్షి : రామగుండం-3 ఏరియా లోని ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ నందు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ కొత్తగూడెం ఏరియా లోని వి.కె.ఉపరితల గని (ఓ.సి) కి ప్రాజెక్ట్ ఆఫీసర్ గా బదిలీ పై వెళ్తున్న జి.శంకర్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, వివిధ విభాగాల అధిపతులు మంగళ వారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, బి.సుదర్శనం, కె.ఐలయ్య , సి.జె.సురేఖ, రవికుమార్, ఆర్.రాజేశ్వరి, ఆసిఫ్ యాసిన్, జ్ఞానసంబంధన్, కోల శ్రీనివాస్, మేఘన,డివై పియం ఎన్. వంశీధర్, ఇతర అధికారులు తదితరులు

## ప్రత్యేక పూజలకు హాజరైన బోధన్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి

బోధన్, సెప్టెంబర్ 8 ( జనంసాక్షి ) : శ్రావణమాస చివరి మంగళవారం సందర్భంగా మన బోధన్ పట్టణంలో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ మారుతి మందిర్ లో ప్రత్యేక ఆకు పూజ నిర్వహించారు. ప్రత్యేకంగా బోధన్ పట్టణ ఫస్ట్ క్లాస్ జడ్జి సాయిశివ నిజామాబాద్ జిల్లా సిపి కమిషనర్ పి సాయి చైతన్య, వ్యాపారవేత్త సదానంద్, సాయా గౌడ్, రామకృష్ణ, భక్తులు పాల్గొనగా ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షం పొంది అనంతరం తీర్థ ప్రసాద స్వీకరించారు.



# రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో



కథలాపూర్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి ) కథలాపూర్ మండల కేంద్రంలోని రైతులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మంగళవారం కథలాపూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గోపాల్ రెడ్డి,మారుతి,జలపతి రెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ కోతలతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.బీజేపీ మండల శాఖ కథలాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడిపెల్లి గోపాల్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి,సర్పంచ్లు మల్యాల రమేష్,ధర్మపురి జెలందర్, ప్రశాంత్ గౌడ్, నాయకులు బద్రి సత్యం,యాటకర్ల అశోక్,పిడుగు ఆనందరెడ్డి,నరెడ్ల రవి,గడ్డం జీవన్ రెడ్డి, కథలాపూర్ మహేష్,ఆరే శివ,జిల్లా సత్యం,బొమ్మ మధు,నంద్యాడపు వెంకటేష్, నరేందర్,శ్రీధర్,నరేష్, మహిపాల్, ప్రసాద్, రాజం,ప్రసాద్, రవి,వెంకటేష్,రాజేష్,గంగాధర్, బూమయ్య,రవీందర్,లోక్య నాయక్, రాజారెడ్డి,మహేష్, సత్యం, వెంకటేష్, రాజేష్,ప్రతాప్, సునీల్,సాయిరెడ్డి,రాజేష్, రాంసింగ్,వీరేందర్,నవీన్, గంగారెడ్డి,సురేష్,సాయి, చిన్నరాజం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.